సాక్షి 24|7
పశ్చిమగోదావరి
గురువారం 31-8-2017

కాపు నాయకుల గృహ నిర్బంధం

తణుకు టౌన్ : కిర్లంపూడిలో కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నిర్వహించిన కాపు జేఏసీ సమావేశానికి హాజరు కాకుండా తణుకులో కాపు నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. బుధవారం తణుకులో నివాసం ఉంటున్న పెరవలి మండల కాపు సంఘం అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొచ్చెర్ల ప్రసాద్‌ను అపార్ట్‌మెంట్ నుంచి బయటకు రాకుండా పోలీసులు కాపలా ఉన్నారు. ఇదే విధంగా మరికొంత మందిని కూడా గృహాల నుంచి బయటకు రానీయ లేదు. అయితే తణుకు ప్రాంతానికి చెందిన కొందరు కాపు నాయకులు కిర్లంపూడిలో నిర్వహించిన కాపు జేఏసీ సమావేశానికి హాజరై ముద్రగడకు సంఘీభావం తెలిపారు.



ఆందోళన ఉధృతం

- చాగల్లులో కొనసాగుతున్న దీక్షలు **3**



కాదేదీ వ్యర్థం..!

- దేశంలోనే మొదటగా నరసాపురంలో మలవ్యర్థ శుద్ధి కేంద్రం **7**



భళా ఉద్యాన ఉత్పత్తులు

- మగ్గిన మామిడిపండ్లు
- ఉద్యాన వర్సిటీ వినూత్న ప్రయోగం **8,9**



ముగిసిన పోటీలు

- సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్
- మెన్స్ సింగిల్స్ విన్నర్ ఫరీద్ **16**

ప్రభుత్వ తీరుతో పోలవరం నిర్వాసితులు నష్టపోతున్నారు. పరిహారం పరిహాసంగా మారుతోంది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలోనూ తీవ్రంగా నష్టపోతున్నారు. బ్రోకర్ల ద్వారా అధికారులు దందాలు చేయడంతో బాధితులుగా మారిపోతున్నారు. వ్యక్తిగత పరిహారం విషయంలో స్థానికులను స్థానికేతరులుగా చూపారు. పెళ్లి కాని వారిని పెళ్లి అయినట్లుగా చూపించి వారికి పరిహారం అందకుండా చేశారు. పంటలకు ఇచ్చే నష్టపరిహారం కూడా దారి మళ్లింది. ఈ నేపథ్యంలో బాధితుల గాథలను వెలుగులోకి తీసుకువచ్చి వారికి అండగా నిలబడాలని 'సాక్షి' నిర్ణయించింది. మీరు చేయాల్సిందల్లా.. మీకు జరిగిన నష్టాన్ని మా దృష్టికి తీసుకురావడమే..మీ వద్ద ఉన్న ఆధారాలను, ఏ విధంగా మీరు నష్టపోయారనే విషయాన్ని 'సాక్షి' ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళతాం.

మీకు సాక్షి తోడుగా

నిర్వాసితులారా
స్పందించండి

కాల్ చేయాల్సిన ఫోన్ నంబరు
94411 70751

- ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో అక్రమాలపై నిరసన
- నిర్వాసితులకు అర్థం మార్చిన అధికారులు
- స్థానికుల పేర్లు నాన్‌లోకల్ జాబితాలో
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
- కేఆర్‌పురం ఐటీడీఏకు క్యూ కట్టిన బాధితులు



ధర్మాగ్రహం



ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గిరిజనులు

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

అక్కడే పుట్టి అక్కడే పెరిగినా... అస్తులు, అనుబంధాలు పెనవేసుకుపోయినా... ఉపాధి కోసం ఇళ్లు వదిలి వెళ్లిన వారందరినీ ప్రభుత్వం నాన్‌లోకల్‌గా మార్చేసింది. అసలు నిర్వాసితుల విషయంలో లోకల్ – నాన్ లోకల్ అనే పదాలకు స్పష్టమైన నిర్వచనాలు ఉన్నా దాన్ని అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. తమకు అనుకూలంగా ఉన్న నిబంధనలను అడ్డం పెట్టుకుని ఆర్‌అండ్‌ఆర్ జాబితా విడుదల చేశారు. దీంతో రెండు మండలాల్లో సుమారు ఆరువేల మంది నాన్‌లోకల్‌గా మారిపోయి ప్యాకేజీకి అర్హులు కాకుండా పోయారు. కేవలం ప్యాకేజీ ఎగ్గొట్టేందుకే ఈ తరహా నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లి కాని వారికి కూడా పెళ్ళయినట్లు చూపించడం, బతికి వున్న వారిని కూడా చనిపోయినట్లు చూపడం పట్ల వేలేరుపాడు, కుక్కునూరు

మిగతా 2వ పేజీలో ▶

ఇక మిషన్ అంత్యోదయ

- నూతన పథకానికి తెరతీసిన ప్రభుత్వం
- జిల్లాలో 200 గ్రామాలు ఎంపిక
- పేదరిక నిర్మూలనకు చర్యలు
- ఆదాయ వనరులు పెంచేందుకు కృషి

ఏలూరు (మెట్రో) : పల్లెల్లో ఆదాయ వనరులు పెంచి ప్రతి కుటుంబానికి ఆర్థికంగా భరోసా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో 'మిషన్ అంత్యోదయ' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలు చేయనుంది. ఈ పథకం ద్వారా ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు పేదరిక నిర్మూలన కోసం వారు ఆదాయాన్ని పెంచుకునే విధంగా

మిగతా 2వ పేజీలో ▶

పథకం మంచిదే.. ఆచరణే ప్రశ్నార్థకం

మిషన్ అంత్యోదయ ద్వారా గ్రామాలు అభివృద్ధి చేయడం శుభ పరిణామమే. అయితే ఇప్పటికే గ్రామాల్లో ఏ పనిచేసినా తమకు చెప్పకుండా చేస్తే ఊరుకునేది లేదని జన్మభూమి కమిటీల ముసుగులో తెలుగు తమ్ముళ్లు అధికారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మిషన్ అంత్యోదయ పథకం ఆశించిన ఫలితాలు సాధిస్తుందో లేదో చూడాల్సిందే.

ధర్మాగ్రహం

మొదటి పేజీ తరువాయి

మండలాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. బుధవారం కేఆర్‌పురం ఐటీడీఏ కార్యాలయం నిర్వాసితులకు జరిగిన అన్యాయంపై ధర్నాలతో హోరెత్తింది.

చట్టం ఏం చెబుతోంది....

2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రాజెక్ట్ అఫెక్టెడ్ పీపుల్ (నిర్వాసితులు)ని ఏ విధంగా చూడాలనే అంశంపై ఈ ఏడాది మే 29న ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ జి రేఖారాణి శ్రీకాకుళం కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఒక మెమో విడుదల చేశారు. ఒక కుటుంబానికి చెందిన భూమి గాని కదల్చలేని ఆస్తి (ఇళ్లు)గాని తీసుకుంటే వారిని నిర్వాసితులుగా గుర్తించమని ఉందని అయితే ఎంత భూమి సేకరిస్తే వారిని నిర్వాసితులుగా గుర్తించ వచ్చన్న ప్రశ్నకు.... వారి వద్ద నుంచి చిన్న మొత్తంలో భూమిని తీసుకున్నా వారిని నిర్వాసితులుగా గుర్తించాల్సిందేనని భూసేకరణ చట్టంలో స్పష్టంగా ఉంది. ఒక కుటుంబానికి ఐదు ఎకరాల భూమి ఉండి దానిలో వ్యవసాయం చేయకుండా, వ్యవసాయంపై ఆ కుటుంబం ఆధారపడకుండా, వేరే ప్రాంతంలో ఉంటున్నా వారిని నిర్వాసితులుగానే గుర్తించి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాలని ఉంది. కుటుంబ పెద్దను మాత్రమే నిర్వాసితులుగా చూడాలని ఉంది. అయితే కుటుంబ పెద్దగా ఉండి, భూమి తన పేరున ఉన్న వారిని కూడా స్థానికంగా ఉండటం లేదన్న పేరుతో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వడానికి నిరాకరించడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. తాట్కూరు గొమ్ములో పలివెల రామకృష్ణ తండ్రి గతంలో కరణంగా పనిచేశారు. రామకృష్ణ కూడా సొసైటీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. వారు 2007లోనే పోలవరం కోసం భూములు ప్రభుత్వానికి అప్పగించారు. ఇటీవల మిగిలిన భూమి కూడా ఇచ్చారు. 2007లో ఆర్‌అండ్‌ఆర్ ఇవ్వలేదు. ఇప్పుడు ఇస్తున్నారు. కొత్తగా మూడేళ్ల నుంచి ఇక్కడే ఉన్నవారికే ఇస్తామంటూ కొత్త నిబంధన పెట్టి రామకృష్ణను నాన్‌లోకల్‌గా చేశారు. ఇదే గ్రామంలో ఒక గిరిజన మహిళ కొన్ని దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నా ఆమెను కూడా నాన్‌లోకల్‌గా చూపించారు. ఇలా ప్రతి గ్రామంలోనూ ఇదే విధంగా అర్హత ఉన్న వారిని నాన్ లోకల్‌గా చూపించడంతో వీరంతా ఆందోళన చెందుతున్నారు.

ఇక్కడే పుట్టి పెరిగా..



నేను పుట్టిపెరిగింది ఇక్కడే. ప్రతి నెలా రేషన్ తీసుకుంటున్నాను. ఆధార్ కార్డు కూడా ఉంది. ఉద్యోగం కోసం వేరే మండలంలో పని చేయడానికి వెళ్తే నన్ను నాన్ లోకల్‌గా చూపించారు. మొదటి లిస్ట్‌లో అర్హుల జాబితాలో ఉన్నా ఇప్పుడు ప్రకటించిన జాబితాలో తొలగించారు.

– గుడిమెట్ల రామచంద్రరావు, భూదేవిపేట గ్రామం, వేలేరుపాడు

ఉద్యోగరీత్యా బయట ఉంటే..



నేను ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఖమ్మం జిల్లాలో పని చేస్తున్నాను. నేను పుట్టిపెరిగింది ఇక్కడే ఆధార్ కార్డు దగ్గర నుంచి అన్ని ఆధారాలు ఉన్నా నన్ను నాన్‌లోకల్‌గా చూపించారు. పొట్టకూటి కోసం బయటకు వెళ్లినవారు నిర్వాసితులు కాకుండా ఎలా పోతారు...అధికారులు స్పందించడం లేదు...

– ఎంఎస్ రామకృష్ణ, తాట్కూరుగొమ్ము పంచాయితీ

నెలల తరబడి తిరుగుతున్నాం



ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో మా కుటుంబానికి సంబంధించిన పేర్లు లేవు. అలాగే భూములకు సంబంధించి కూడా ప్యాకేజీలు లేవు. ఎన్నో నెలలుగా అధికారుల చుట్టూ తిరిగాం. ప్యాకేజీల్లో పేర్లు లేకపోవడం వల్ల తీవ్రమైన నిరాశ చెందుతున్నాం. మా పేర్లను కూడా ప్యాకేజీలో ఎక్కించాలి.

– జోడే బాబు, వంజంవారిగుంపు, వేలేరుపాడు మండలం

మా మొర ఎవరికి చెప్పాలి?



గ్రామ సభల సమయంలో రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, అధికారులు అడిగిన అన్ని పత్రాలను ఇచ్చాం. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన ప్యాకేజీ లిస్ట్‌లో మా పేర్లు లేవు. మాకు ఇస్తారా, ఇవ్వరా అనేది అర్థం కావడంలేదు. ఐటీడీఏ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే అధికారులు లేకుండా పోయారు. మా మొర ఎవ్వరికి చెప్పుకోవాలి.

– మోద్యు కృష్ణ, వంజంవారిగుంపు, వేలేరుపాడు

మా వివరాలు నమోదు కాలేదు



నిర్వాసితుల కొరకు ప్రకటించిన ప్యాకేజీలో బతికున్న వారు చనిపోయినట్లు నమోదై ఉంది. అలాగే బతుకు తెరువు కోసం బయట ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లు కూడా నమోదు కాలేదు. మా కుటుంబంలోని భూములు, మా వివరాలు కూడా నమోదు కాలేదు. ఇలాగైతే మాకు ప్యాకేజీ ఎప్పుడు అందుతుంది? అయోమయ స్థితిలో మేం బతుకుతున్నాం.

– బాడిస సుజాత, వంజంవారిగుంపు

ఇక 'మిషన్ అంత్యోదయ'

మొదటి పేజీ తరువాయి

మార్గాలను దరి చేర్చాలన్నది మిషన్ అంత్యోదయ ఉద్దేశం. ఈ పథకం ద్వారా జిల్లాలో 200 గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో సంపూర్ణ అభివృద్ధిని సాధించాలన్న దిశగా చర్యలు చేపట్టనున్నారు. ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకుని విడతల వారీగా ఇతర గ్రామాలను ఎంపిక చేసి అభివృద్ధికి పట్టం కట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో గ్రామ సభ నిర్వహించడం ద్వారా పేదరికం లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని తీర్మానం చేయాలి. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ సూక్ష్మ ప్రణాళికను తయారు చేసి అమలు చేయడంతోపాటు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. మానవ వనరులు, సంస్థలను గుర్తించి మిషన్ అంత్యోదయ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఎంపిక చేసిన గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం కుటుంబ, గ్రామ వికాసాలు లక్ష్యంగా పలు పథకాలను అమలు చేయనున్నారు. దీనికి వేర్వేరుగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ప్రతి కటుంబానికీ నెలకు రు.10 వేలు ఆదాయం వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో భరోసా కల్పిస్తారు. గ్రామాల్లో వ్యవసాయాన్ని రైతలకు లాభసాటిగా మార్చేందుకు భూసార పరీక్షలు, వర్మీకంపోస్టు యూనిట్లు, ఉద్యాన పంటల సాగు, పశుగ్రాసాల పెంపకం, ఎన్‌టీఆర్ జలసిరి, సాగునీటి సదుపాయాల కల్పన, భూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. గ్రామాల్లో కూలీలకు మరింత చేయూతనందించి ఆర్థిక ఆసరా కల్పించేందుకు ఉపాధి హామీ పథకంలో పంట కుంటల తవ్వకం, చెరువుల్లో పూడికతీత, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టనున్నారు. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగ యువతకు నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడంతో పాటు వివిధ నైపుణ్య, కార్పొరేట్ సంస్థలు, విశ్వవిద్యాలయాల సహకారంతో స్వయం ఉపాధి పొందేలా చేస్తారు.

మరికొన్ని అభివృద్ధికి బాటలు : గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తారు. అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం చేపడతారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం, ఇంకుడుకుంతల తవ్వకం, సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేసి పంచాయతీల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటారు. అంతే కాకుండా పాఠశాల్లో వందశాతం విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన, అదనపు తరగతి గదుల నిర్మాణాలు, క్రీడా మైదానాల అభివృద్ధి చేస్తారు.

గరగపర్రు దళితుల వినూత్న నిరసన



గరగపర్రులో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న దళితులు

పాలకోడేరు : గరగపర్రులో అంబేడ్కర్ విగ్రహాన్ని అధికారికంగా ప్రభుత్వం ప్రతిష్ఠించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గరగపర్రులో దళితులు న్యాయం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలోని దళితులందరూ సాంఘిక బహిష్కరణకు గురైతే కొంత మందికి మాత్రమే నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం దారుణమని విమర్శించారు. మిగిలిన 45 కుటుంబాలకు తక్షణం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం దళితులకు న్యాయం చేయకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దీక్షలో కూర్చున్న దళితులు కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకుడు కారుమంచి క్రాంతిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లి ప్రసాద్, కండెల్లి సోమరాజు, బాతిరెడ్డి జార్జి, చేబోలు సత్యనారాయణ, మాచవరపు సుబ్బారావు, శేషపు అశ్రియ, కేవీపీఎస్ మండల నాయకులు ఏలూరి బాబు, గిరిపల్లి గన్నియ్య, తానేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

తాడేపల్లిగూడెం రూరల్ :

వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సంకల్ప సిద్ధి సభలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, చిత్రంలో సహచర మంత్రులు, ఎంపీలు

రాష్ట్రంలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ఈ ఏడాది రూ.1466 కోట్లు ఖర్చు చేస్తున్నామని, గత ఏడాదితో పోలిస్తే రూ.266 కోట్లు అదనంగా కేటాయింపులు జరిగాయని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయంలో రూ.110 లక్షలతో నిర్మించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంకల్ప సిద్ధి సభకు ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యానపంటలైన మామిడి, జీడి తదితర పంటలు సాగు చేయడంతో పాటు బిందు, తుంపర సేద్యం ఆచరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందని, ఈ ఒక్క ఏడాదిలోనే రూ.450 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాసంక్షేమ కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న రైతు రథం ట్రాక్టర్లను రైతులు వినియోగించుకోవాలన్నారు. జిల్లాను విద్యాపరంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగానే మరో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రాన్ని కోరనున్నట్టు తెలిపారు.

రైతు అప్పు ఇచ్చే స్థాయికి ఎదగాలి : రైతు అప్పు తీసుకునే స్థాయి పోయి అప్పు ఇచ్చే స్థాయికి ఎదగాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. 75 ఏళ్ల క్రితం సంకల్ప సిద్ధితో క్విట్ ఇండియా ఉద్యమానికి నాంది పలకడం జరిగిందని, అదే సంకల్ప సిద్ధితో ముందుకు వెళితే దేనినైనా సాధించుకోగలమన్నారు. జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ మెట్ట రైతాంగం వ్యవసాయ పరంగా అభివృద్ధి సాధించడానికి ఎన్టీఆర్ కృషి ఉందన్నారు. భవిష్యత్‌లో రూ.100 కోట్లతో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. డీసీసీబీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగిల్ విండో విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని, ఈ విధానం వల్ల రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అనంతరం ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, మంత్రులు, ఎంపీలు, ఉద్యానవర్సిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌పై మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, సహచర మంత్రులు, పార్లమెంటు సభ్యులతో కలిసి ట్రాక్టర్ నడిపారు. భూసార పరీక్షా మొబైల్ వాహనాన్ని పరిశీలించారు. ఎంపీలు తోట సీతారామలక్ష్మి, మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, వైస్‌చైర్మన్ చింతల వెంకటరమణ, ఉద్యానవర్సిటీ వీసీ చిరంజీవి చౌదరి, డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీఎస్‌కె. రెడ్డి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకురాలు గౌసియా బేగం, ఎంపీపీ గన్నమని దొరబాబు, కెవికె సమన్వయ కర్త ఇ.కరుణశ్రీ పాల్గొన్నారు.

నిర్వాసితుల తిరుగుబాటు

- వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన
- నాన్‌లోకల్‌గా ధ్రువీకరించడాన్ని నిరసిస్తూ వీఆర్‌ఓ నిర్బంధం



వేలేరుపాడు తహసీల్దార్‌ను నిలదీస్తున్న కట్కూరుకు చెందిన నిర్వాసితులు

వేలేరుపాడు : తాము తాతముత్తాల నుంచి గ్రామంలో నివసిస్తున్నప్పటికీ పోలవరం ప్రాజెక్టు పునరావాస, వ్యక్తిగత ప్యాకేజీ జాబితాలో అధికారులు స్థానికేతరులుగా ధ్రువీకరించడాన్ని నిరసిస్తూ మండలంలోని కట్కూరు గ్రామ నిర్వాసితులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన నిర్వహించారు. తమ పేర్లు నాన్ లోకల్‌గా ఎలా ధ్రువీకరించారంటూ తహసీల్దార్ శ్రీనివాస్‌ను నిలదీశారు. తహసీల్దార్ సమాధానమిస్తూ తమ వల్ల జరిగిన తప్పుకాదని, కేఆర్‌పురం ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. దీనిపై సంతృప్తిచెందని గ్రామస్తులు కట్కూరు వీఆర్‌ఓ మంగతాయారు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు.

తాము స్థానికులుగా ధ్రువీకరించే రేషన్ కార్డులు, ఇతర సర్టిఫికెట్‌లు ఉన్నప్పటికీ స్థానికేతరులుగా ఎలా తేల్చారంటూ ఆమెను నిర్బంధించారు. గ్రామంలో విచారించి తాము స్థానికులని ధ్రువీకరిస్తున్నట్టు సంతకం చేయాలని పట్టుబట్టారు. వాహనం పై బయటికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. చివరకు ఎస్సై వెంకటరాజా వచ్చి వీఆర్‌ఓను బయటకు తీసుకెళ్లారు. ఆందోళనలో కట్కూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు పాల్గొన్నారు.

సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన ఉద్ధృతం

- చాగల్లులో కొనసాగుతున్న దీక్షలు
- గూడెంలో మంత్రులను కలసి వినతిపత్రం అందజేత
- మద్దతుగా సీఐటీయూ జిల్లా వ్యాప్త ఆందోళనలు



తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన

చాగల్లు : స్థానిక జైపూర్ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగుల ఆందోళన ఉద్ధృతమవుతోంది. ఫ్యాక్టరీ గేటు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 15వ రోజుకు చేరాయి. వీరికి మద్దతుగా జిల్లా అంతటా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఉద్యోగ, కార్మిక సంఘం అధ్యక్షుడు నీరుకొండ కృష్ణారావు మాట్లాడుతూ పది నెలలుగా తమకు రావల్సిన వేతనాలు, రెండేళ్ల నుంచి ఇవ్వవలసిన పీఎఫ్ సొమ్ములు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లిగూడెం అగ్రికల్చరల్ యూనివర్సిటీకి వచ్చిన వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు, నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజులను కలిసి వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. మంత్రులను కలసిన వారిలో యూనియన్ నాయకులు తూము రోతు చిన్నారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, మాదాల శ్రీనివాసరావు, బొడ్డు వీరవెంకట తాతారావు, కొడవటి గంగరాజు, ఖండవిల్లి వెంకటాచార్యులు ఉన్నట్టు చెప్పారు. ఇది ఇలా ఉండగా సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు వెంటనే వేతనాలను యాజమాన్యం చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం చాగల్లులో ర్యాలీ నిర్వహించారు.700 కుటుంబాల ఆకలికేకలు ప్రభుత్వానికి పట్టడం లేదని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయంనకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ అమీన్ రావుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు కేకే దుర్గారావు, ఎస్‌కే ఆదాం పోశమ్మ, బి.రమేష్, కె.బుద్ధుడు, జి.సుబ్బారావు పాల్గొన్నారు.

శనివారం నాటికి రెండు నెలల జీతం : ఎంపీ

చాగల్లులో సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని రాజమండ్రి ఎంపీ మాగంటి మురళీమోహన్, మంత్రి కేఎస్ జవహర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ సమస్య సీఎం దృష్టిలో ఉందని చెప్పారు. ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నష్టాల్లో ఉన్న జైపూర్ సుగర్ ఫ్యాక్టరీని కేసీపీ యాజమాన్యంతో ఒప్పించి కొనుగోలు చేయించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ శనివారం నాటికి రెండు నెలల వేతనాలు ఇప్పిస్తామని, తరువాత మిగిలిన అన్ని బకాయిలు ఫ్యాక్టరీ కొనుగోలు చేసిన యాజమాన్యంతో ఇప్పిస్తామని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు.

రైలుకు ఎదురెళ్లి విద్యార్థి ఆత్మహత్య

- కళాశాల యాజమాన్యం మందలించడంతో మనస్తాపం
- జెట్టిపాలెం గ్రామంలో విషాద ఛాయలు

మొగల్తూరు :

కళాశాల యాజమాన్యం మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ విద్యార్థి రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. క్షణికావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. ఏకై క కుమారుడును పోగొట్టుకున్న తల్లితండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రామన్నపాలెం పంచాయతీ జెట్టిపాలెంకు చెందిన అడపా వెంకటేశ్వరరావు, శాంతమణిల ఏకైక కుమారుడు మణికంఠ. సీతారాంపురం స్వర్ణాంధ్ర కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 24న కాలేజీ యాజమాన్యం మందలించడంతో దిగాలుగా ఇంటికి చేరుకున్న మణికంఠ మనస్తాపంతో 25న ఉదయం ఇంట్లోంచి బయటకు వచ్చాడు. అదే రోజు కుటుంబ సభ్యులు, బంధువులు మొగల్తూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మణికంఠ ఆచూకీ కోసం వెతకడం మొదలు పెట్టారు. పోలీసులు నరసాపురం రైల్వేస్టేషన్‌లో సీసీ టీవీ పుటేజ్‌ను పరిశీలించగా విజయవాడ వైపు వెళ్లే రైలు ఎక్కినట్టు తెలిసింది. విజయవాడ చుట్టుపక్కల ప్రాంతంలో గాలింపు చేపట్టారు. అయితే తెనాలి రైల్వే ట్రాక్‌పై ఓ యువకుని మృతదేహం పడి ఉందని, మార్చురీలో భద్రపర్చారని ఈ నెల 29న సమాచారం అందడంతో కుటుంబ సభ్యులు అక్కడ రైల్వే పోలీసులను సంప్రదించారు.



అడపా మణికంఠ (ఫైల్)

25వ తేదీ సాయంత్రం రైలుకు ఎదురెళ్లి ఆత్యహత్యకు పాల్పడ్డాడని, శవాన్ని మార్చురిలో భద్రపర్చామని పోలీసులు తెలిపారు. ఆత్మహత్య చేసుకుంది మణికంఠ అని కుటుంబ సభ్యులు గుర్తించి మృతదేహాన్ని జెట్టిపాలెంకు తీసుకువచ్చారు. మణికంఠ మృతితో జెట్టిపాలెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

చెరువులో పడి వ్యక్తి మృతి

టి.నరసాపురం : మండలంలోని రాజు పోతేపల్లి గ్రామానికి చెందిన కంటిపూడి వెంకటేశ్వరరావు (42) మంగళవారం రాత్రి చెరువులో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బహిర్భూమికి వెళ్లి వస్తానని ఇంటి వద్ద చెప్పి బయటకు వెళ్లిన వెంకటేశ్వరరావు ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు గాలించారు. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో వారి ఇళ్ల సమీపంలో ఉన్న వెంకటపతిరాజు చెరువులో వెంకటేశ్వరరావు మృతదేహం కనిపించింది. అతని భార్య లక్ష్మి ఫిర్యాదుతో ఎస్సై కె.నాగేంద్రప్రసాద్ బుధవారం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వరరావుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



వెంకటేశ్వరరావు మృతదేహం

చోరీ కేసులో ఇద్దరికి జైలు

తణుకు : పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామంలో గతేడాది జరిగిన చోరీ కేసులో ఇద్దరికి ఆర్నెళ్ల చొప్పున జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పెనుమంట్ర ఎస్సై జీజే ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సపాటి వెంకటనర్సింహమూర్తి పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. గతేడాది జూన్ 17న రాత్రి బాకీ చెల్లించే నిమిత్తం గ్రామం సెంటర్‌కు వెళ్లి డబ్బులు చెల్లించి తిరిగి వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వెంబడించి నర్సింహమూర్తి వద్ద క్యాష్ బ్యాగ్ ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. గమనించిన స్థానికులు దుండగులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీనిపై అప్పటి ఎస్సై కె.వీరబాబు తాడేపల్లిగూడేనికి చెందిన నిందితులు కుంబాల సుబ్బారావు, చినమర్తి వెంకటష్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణ అనంతరం బుధవారం తణుకు రెండో అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ జి.దీనా ఇద్దరికి ఆర్నెల్ల చొప్పున శిక్ష ఖరారు చేస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రవిప్రసాద్ వాదించగా ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్సై జీజే ప్రసాద్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ డి.వెంకటేశ్వరరావు సహకరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఐదుగురికి జరిమానా

ఏలూరు (సెంట్రల్) : టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఐదుగురికి జరిమానా విధించినట్టు ఎస్సై కె.రామారావు బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి తంగెళ్లమూడి, ఆర్‌ఆర్‌పేట తదితర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిని గుర్తించి న్యాయస్థానంలో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.1500 జరిమానా విధించినట్టు చెప్పారు.

పాము కాటుకు గురై వ్యక్తి దుర్మరణం

నరసాపురం రూరల్ : కొప్పర్రు కొత్తపేటకు చెందిన మెట్టు దండు(46) మంగళవారం పాము కాటుకు గురై మృతిచెందినట్టు రూరల్ పోలీసులు తెలిపారు. దండు పొలంలో కూలి పనికి వెళ్లి పచ్చ గడ్డి కోస్తుండగా పాము కాటేసింది. ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహానికి బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

కలప స్వాధీనం



పోలవరం అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్న కలప

పోలవరం రూరల్ : గోదావరి నదిలో అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకున్నట్టు పోలవరం అటవీశాఖ రేంజ్ అధికారి ఎన్.దావీదురాజు బుధవారం తెలిపారు. అగ్రహారం సమీపంలో నదిలో 99 టేకు, 4 రోజ్‌వుడ్ ముక్కలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీటి విలువ 31,570 రూపాయలు ఉంటుందన్నారు. స్వాధీనం చేసుకున్న వారిలో సెక్షన్ ఆఫీసర్ సోమరాజు, ఏబీవో నరసింహం, సిబ్బంది ఉన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

పరిశోధనలకు అర్హత సాధించండిలా..

● యూజీసీ నెట్-2017 నోటిఫికేషన్ జారీ ● ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఆఖరు తేదీ సెప్టెంబర్ 11

నిడమర్రు : ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో పరిశోధన చేయడానికి, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేయాలనుకునే వారికోసం యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యూజీసీ) ఏటా నిర్వహించే ఉమ్మడి పరీక్ష 'నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)–2017' సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

సీబీఎస్‌ఈ ఆధ్వర్యంలో

యూజీసీ పక్షాన సెంట్రల్ బోర్డు ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) ఈ నెట్ పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్షతో జూనియర్ రీసెర్చ్ ఫెలో(జేఆర్‌ఎఫ్), అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత (లెక్చరర్‌షిప్) కోసం ఈ నెట్ నిర్వహిస్తారు. పీజీ ఉత్తీర్ణులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు ఈ నెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.

84 సబ్జెక్టుల్లో నెట్ నిర్వహణ

ఈ నెట్ పరీక్ష 84 సబ్జెక్టుల్లో నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా 91 పట్టణాల్లో పరీక్ష కేంద్రాలను సీబీఎస్‌ఈ ఏర్పాటు చేసింది. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కనీసం 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైనవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ/దివ్యాంగ అభ్యర్థులు అయితే కనీసం 50 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణులు కావాలి.



● ఫైనల్ ఇయర్ పీజీ పరీక్షలు రాసినవారు, రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే అభ్యర్థులు నెట్ ఫలితాలు విడుదలైన రెండేళ్లలోపు వారు పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలి. ఒకవేళ ఉత్తీర్ణులు కాకుంటే వారిని అనర్హులుగా ప్రకటిస్తారు.

వయోపరిమితి

జూనియర్ రిసెర్చ్ ఫెలో(జేఆర్‌ఎఫ్)కు దరఖాస్తు చేసుకునేవారి వయసు 2017, నవంబర్ నాటికి 28 ఏళ్ల వయస్సు మించరాదు. రిజర్వేషన్ వర్తించేవారికి నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎలిజిబిలిటీకి దరఖాస్తు చేసుకునే వారికి ఎటువంటి వయోపరిమితి లేదు.

● జేఆర్‌ఎఫ్‌కు ఎంపికైన వారికి రెండేళ్లపాటు నెలకు రూ.33 వేల చొప్పున ఉపకార వేతనం ఇస్తారు. ఎస్సీ, ఎస్టీ, శారీరక అంగవైకల్యం ఉన్నవారు, ఓబీసీ నాన్ క్రీమీలేయర్(ఓబీసీల్లో రూ.8 లక్షలలోపు వార్షికాదాయం ఉన్నవారు) అభ్యర్థులకు ఐదేళ్ల మినహాయింపు ఉంది.

● **ఫీజు:** జనరల్ అభ్యర్థులు రూ.వెయ్యి, ఓబీసీలకు రూ.500, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ సీలకు రూ.250 పరీక్ష ఫీజుగా చెల్లించాలి

● **పరీక్ష విధానం:** పరీక్షలో మూడు పేపర్లు ఉంటాయి.

● పేపర్–1లో 50 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. అన్ని ప్రశ్నలు తప్పనిసరి. పరీక్ష కాలవ్యవధి గంటా 15 నిమిషాలు. పేపర్–1 అందరికీ కామన్‌గా ఉంటుంది. దీనిలో టీచింగ్/రీసెర్చ్ ఆప్టిట్యూడ్ పరీక్షిస్తారు. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు కేటాయించారు.

● పేపర్–2లో 50 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. అన్ని ప్రశ్నలు తప్పనిసరి. పరీక్ష కాలవ్యవధి గంటా 15 నిమిషాలు. పేపర్–2లో అభ్యర్థి ఎన్నుకొన్న సబ్జెక్టు నుంచి ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నలు రెండు మార్కులు.

● పేపర్–3లో 75 ప్రశ్నలు ఇస్తారు. అన్ని ప్రశ్నలు తప్పనిసరి. మార్కులు 150. పరీక్ష కాలవ్యవధి రెండున్నర గంటలు. పేపర్–3లో కూడా అభ్యర్థి ఎన్నుకున్న సబ్జెక్టు నుంచి ప్రశ్నలు ఇస్తారు.

దరఖాస్తులు ఆన్‌లైన్‌లో

http://cbsenet.nic.in వెబ్‌సైట్‌లో సెప్టెంబర్ 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. బ్యాంక్ చలానా ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సిన తేదీ: సెప్టెంబర్ 12

● **దరఖాస్తు ఆన్‌లైన్ మార్పులు చేర్పులకు అవకాశం:** సెప్టెంబర్ 19 నుంచి 25 తేదీ వరకూ

● **ఆన్‌లైన్‌లో ప్రవేశపత్రం అందుబాటులో:** అక్టోబర్ 3వ వారం

● **పరీక్ష తేదీ:** నవంబర్ 5

● **పరీక్షా కేంద్రాలు:** తెలుగు రాష్ట్రాల్లో విజయవాడ, తిరుపతి, వైజాగ్, హైదరాబాద్, వరంగల్.

ఏలూరు వాతావరణం

గరిష్టం : 34.0 | కనిష్టం : 25.6

నేడు : పిల్ల గాలులు వీస్తాయి. ఓ మోస్తరు వేడి ఉక్కపోత. ఉదయం, సాయంత్రం, రాత్రి వాతావరణం ఆహ్లాదం. ఆకాశం మేఘావృతం.
గరిష్టం 34 డి.సె. కనిష్టం 26 డి.సె.

రేపు : ఓ మోస్తరు గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతం. పగలు వేడి, ఉక్కపోత. ఉదయం కూడా ఓ మోస్తరు వేడి వాతావరణం.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 25 డి.సె.

శనివారం: కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉంది. పిల్ల గాలులు వీయవచ్చు. పగలు వేడి, ఉక్కపోత. ఆకాశం మేఘావృతం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 25 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

రైల్వే సమాచారం

భీమవరం జంక్షన్ నుంచి విజయవాడకు

57218	ప్యాసింజర్	మాచర్ల–భీమవరం	డైలీ	14.40	----
77204	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	17.50	17.55
77232	ప్యాసింజర్	భీమవరం – గుడివాడ	డైలీ	----	05.25
57282	ప్యాసింజర్	నరసాపురం – గుంటూరు	డైలీ	07.05	07.10
77203	ప్యాసింజర్	నరసాపురం – గుడివాడ	డైలీ	08.50	08.55
57298	ప్యాసింజర్	నరసాపురం – గుంటూరు	డైలీ	13.40	13.45
57280	ప్యాసింజర్	భీమవరం – గుడివాడ	డైలీ	----	15.40
77205	ప్యాసింజర్	నరసాపురం – భీమవరం	డైలీ	16.50	16.55
17404	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – తిరుపతి	డైలీ	18.15	18.20
17255	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – హైదరాబాద్	డైలీ	19.45	19.50
77206	ప్యాసింజర్	భీమవరం – విజయవాడ	డైలీ	----	21.15

భీమవరం జంక్షన్ నుంచి నిడదవోలు వైపునకు

57264	ప్యాసింజర్	నరసాపురం – విశాఖపట్న	డైలీ	00.10	00.40
57262	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	08.55	----
77238	ప్యాసింజర్	రాజమండ్రి– భీమవరం	డైలీ	14.35	----
77240	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	19.50	----
57279	ప్యాసింజర్	గుడివాడ –నరసాపురం	డైలీ	20.45	20.50
57281	ప్యాసింజర్	గుంటూరు – నరసాపురం	డైలీ	21.32	21.35
77241	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	23.15	----
57229	ప్యాసింజర్	మచిలీపట్నం–నరసాపురం–విశాఖపట్నం	డైలీ	00.15	00.35
57263	ప్యాసింజర్	నరసాపురం – నిడదవోలు	డైలీ	05.10	05.20
77237	ప్యాసింజర్	భీమవరం – రాజమండ్రి	డైలీ	----	07.30
17241	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – విశాఖపట్నం	డైలీ	10.55	11.00
57259	ప్యాసింజర్	భీమవరం – రాజమండ్రి	డైలీ	----	14.45
77239	ప్యాసింజర్	భీమవరం– నిడదవోలు	డైలీ	----	15.50
77243	ప్యాసింజర్	భీమవరం టౌన్–నిడదవోలు	డైలీ	17.25	17.55
77241	ప్యాసింజర్	నరసాపురం – రాజమండ్రి	డైలీ	20.45	20.50

భీమవరం జంక్షన్ నుంచి నరసాపురం వైపునకు

57230	ప్యాసింజర్	విశాఖ–నరసాపురం–మచిలీపట్నం	డైలీ	03.05	03.50
57265	ప్యాసింజర్	విశాఖపట్నం–నరసాపురం	డైలీ	----	03.50
17403	ఎక్స్‌ప్రెస్	తిరుపతి–నరసాపురం	డైలీ	05.11	05.12
77202	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	06.15	06.20
77242	ప్యాసింజర్	రాజమండ్రి–భీమవరం	డైలీ	07.10	----
17256	ఎక్స్‌ప్రెస్	హైదరాబాద్–నరసాపురం	డైలీ	07.05	07.10
57260	ప్యాసింజర్	రాజమండ్రి–నరసాపురం	డైలీ	10.25	10.30
77231	ప్యాసింజర్	విజయవాడ–భీమవరం	డైలీ	11.00	----
77233	ప్యాసింజర్	భీమవరం–నరసాపురం	డైలీ	----	11.20
17242	ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం–నరసాపురం	డైలీ	13.38	13.41
77204	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	17.50	15.55

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతి వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పెసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

బులియన్ నరసాపురం

24 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.29,670

22 క్యారెట్ల బంగారం
10 గ్రాముల ధర రూ.27,740

వెండి కిలో ధర రూ.39,530

కొబ్బరి ధరలు పాలకొల్లు



పాత కాయ
(వెయ్యింటికి) రూ. 10,000

కొత్త కాయ
(వెయ్యింటికి) రూ. 9,000

రిపోర్టర్ల ఫోన్ నంబర్లు : ఆచంట - జేఎం మోహన్, 97053 46806, పెనుగొండ - జి. శ్రీనివాసరావు, 97054 01918, పెనుమంట్ర - ఎస్. జయ రామకృష్ణ, 99081 63555, పోడూరు - బి.చిట్టిబాబు, 73309 35849



అంతా అసంతృప్తి

- మండల పరిషత్ సమావేశంలో వెలిబుచ్చిన సభ్యులు
- ఎంపీడీఓ పనితీరుపై విమర్శలు
- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు విషయం చెప్పలేదని వాపోయిన ఎంపీపీ
- అన్న అమృతహస్తం విఫలమైందన్న అధికార పార్టీ సర్పంచ్
- ఉపాధిహామీ పనులు అవినీతిమయం అన్న వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యులు

ఆచంట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా జరిగింది. ఎంపీపీ మేకా పద్మకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ సారి అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కూడా అసంతృప్తి గళం విప్పారు. ఎంపీడీఓ పనితీరుపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ పథకాల అమలుపై కూడా విమర్శలు చేశారు. వైఎస్సార్ సీపీ మండల పరిషత్ ప్రతిపక్షనాయకుడు సుంకర సీతారామరాజు ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై ధ్వజమెత్తారు.

ఆచంట :

ప్రభుత్వం అమలు చేస్తున్న అన్న అమృతహస్తం పథకంపై అధికార పార్టీకి చెందిన కొడమంచిలి సర్పంచ్ చిలుకూరి వీరవెంకట సత్యనారాయణతోపాటు, వైఎస్సార్ సీపీ ఎంపీటీసీలు సుంకర సీతారామరాజు, పెచ్చెట్టి సత్యనారాయణ ధ్వజమెత్తారు. పథకం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. గర్భిణిలు ఎవరూ అంగనవాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడం లేదని, వంటలు కూడా నాసిరకంగా ఉంటున్నాయని తెలిపారు. దీనిపై ఐడీసీఎస్ సీడీపీఓ సత్యకల్యాణి ఇచ్చిన వివరణపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ కూడా వస్తే పథకం అమలు తీరు చూపిస్తామని ఆమెతో అన్నారు.

సమావేశంపై సమాచారంలేదు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంపై సమాచారం ఇవ్వలేదని అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు గెద్దాడ అదిలక్ష్మి, గుత్తుల నాగమణి, దేవిరెడ్డి ఆంజనేయులు, పెనుమంచిలి సర్పంచ్ వర్ధనపు నవమోహిని ఆరోపించారు. ఎవరో చెబితే తెలుసుకుని సమావేశానికి రావలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం సమాచారం ఇచ్చారని పలువురు సభ్యులు ఆరోపించారు. ఎంపీడీవో వివరణ ఇస్తూ సమావేశం సమాచారం అందించే వ్యక్తి జాప్యం వల్ల ఈ పొరపాటు జరిగిందన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి పొరపాటు జరగకుండా చర్యలు తీసుకుంటానని అన్నారు.

- కొడమంచిలి 1వ వార్డు రహదారి అధ్వానంగా ఉందని, చేపల చెరువులు యథేచ్ఛగా తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని సీతారామరాజు తెలిపారు.
- వల్లూరు గ్రామంలో విద్యుత్ కోతలు అధికంగా ఉన్నాయని, 24 గంటల సరఫరా అనిచెబుతున్నా ఆచరణలో అమలు కావడంలేదని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గెద్దాడ సన్యాసిరావు మాట్లాడుతూ తెలిపారు.
- ఇరిగేషన్ ఏఈ సల్లపూడి శ్రీనివాసు మాట్లాడుతూ బ్యాంకు కెనాల్‌ను ఆనుకుని వన సంరక్షణలో భాగంగా కొబ్బరి చెట్లు నాటుతున్నారని, దీనివల్ల భవిష్యత్‌లో ఆకులు కాలువలోపడి నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని, రైతులు కాలువకు దూరంగా చెట్లు నాటాలని కోరారు.
- రహదారులు భవనాల శాఖ ఏఈ రవిబాబు మాట్లాడుతూ అధ్వానంగా ఉన్న ఎ.వేమవరం–పోడూరు ఆర్ అండ్ బీ రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి అడ్డుగా పెట్టడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఇటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
- ఐకేపీ ఏపీఎం జ్యోతిరాణి మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంలో ఉన్న 18 నుంచి 50 ఏళ్లలోపు వారు చనిపోతే అక్టోబరు 2 నుంచి సాధారణ మరణానికి కూడా రూ.రెండు లక్షల వరకూ పరిహారం అందించే సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు.
- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జజేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో శిధిలావస్థలో ఉన్న రక్షిత మంచినీటి పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. జెడ్పీటీసీ బండి రామారావు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, ప్రత్యేక ఆహ్వానితుడు మన్నె మాధవరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకంపై ఎంపీడీఓతో వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ సభ్యుడి వాగ్వివాదం

ఉపాధి హామీ పథకం అవినీతిమయం

ఉపాధిహామీ పథకం అవినీతిమయంగా మారిందని వైఎస్సార్ సీపీకి చెందిన మండల పరిషత్ ప్రతిపక్ష నాయకుడు సుంకర సీతారామరాజు ఆరోపించారు. కొడమంచిలి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 47 రోజులు పనిచేస్తే 27 రోజులు మాత్రమే మస్తరు వేశారని చెప్పారు. ఈ గ్రామంలో ఖాళీ అయిన ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును గుట్టు చప్పుడు కాకుండా భర్తీ చేయాలని చూశారని ఆరోపించారు. పోస్టు అర్హులకు ఇవ్వకుండా ఉపాధి హామీలో ఎన్నడూ పనులు చేయని మరో వ్యక్తికి జన్మభూమి కమిటీ పేరుతో కట్టబెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పోస్టు భర్తీ పారదర్శకంగా జరగకపోతే న్యాయపోరాటం చేస్తానని అన్నారు. ఉపాధి హామీ పనులపై ఎంపీడీఓకు, ఎంపీటీసీ సీతారామరాజుకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై ఆధారాలు ఉంటే ఇవ్వాలని, దీనిపై ఉన్నతాధికారులతో విచారణ జరిపిస్తామని ఎంపీపీ అన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలినైన తనకు కూడా విషయాలు తెలియకుండా ఎంపీడీఓ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంగ్ పోస్టు ఖాళీ అయిన విషయం ఎంపీడీఓ తనకూ చెప్పలేదని ఆమె వాపోయారు. ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొడమంచిలిలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయలేదని, నోటిఫికేషన్ రాగానే అందరికీ తెలియజేస్తానని చెప్పారు.

చాగల్లు సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

పెనుగొండ : చాగల్లు సుగర్ ఫ్యాక్టరీని తక్షణం తెరిపించి కార్మికులకు బకాయి పడ్డ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ ఆచంట డివిజన్ అధ్యక్షుడు సూర్నిడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీని తక్షణం తెరిపించాలని కోరుతూ బుధవారం పెనుగొండ తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఆరు నెలలుగా చక్కెర కర్మాగారం మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. పరిశ్రమకు కొత్తగా వచ్చిన యాజమాన్యం కార్మికులకు ఇవ్వవలసిన 10 నెలల బకాయి జీతాలు, రెండేళ్లుగా కట్టవలసిన పీఎఫ్ బకాయిలు తమకు సంబంధం లేదనడం దారుణమన్నారు. కొత్త యాజమాన్యం ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ కార్మికుల సమస్యపై వెంటనే స్పందించి పరిశ్రమను తెరిపించాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని, పీఎఫ్ అమలు చేయాలన్నారు. సీఐటీయూ పెనుగొండ మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు, నీలాపు ఆదినారాయణ, గుర్రాల సత్యనారాయణ, మల్లుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పెనుమంట్ర : పెనుమంట్ర మండలపరిషత్ సర్వసభ్యసమావేశం గురువారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ బి.రామ్‌ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీసభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఆలమూరు మలుపులో అదుపులేని ప్రమాదాలు

పెనుమంట్ర : ఆలమూరు–పెనుమంట్ర ప్రధాన రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు కళ్లు తెరవడంలేదు. ఈ రాష్ట్ర రహదారిపై ఆలమూరు శివాలయం వద్ద ఎస్ మలుపులో గతంలో అనేక ప్రమాదాలు జరి గాయి. అయినా అధికారులు పూర్తి స్థాయిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. కాగా ఇటీవల 'సాక్షి' ఈ మలుపులో ప్రమాదాలపై కథనాలు ప్రచురించిన నేపథ్యంలో ఇక్కడ పోలీస్ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టా రు. ఇటీవల వాటిని తొలగించడంతో ప్రమాదాలు పెరిగాయని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఆలమూరు శివాలయం వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇంటర్వ్యూలకు 155 మంది హాజరు

పోడూరు : కవిటం ఇండియన్ బ్యాంకు, ఎస్‌బీఐ బ్రాంచి పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆయా బ్యాంకుల పరిధిలోని కవిటం, కొమ్ముచిక్కాల, పి.పోలవరం గ్రామాల నుంచి 205 మంది అభ్యర్థులు రుణాలకు దరఖాస్తు చేసుకోగా 155 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీఓ ఎంకే ప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహనరావు, బ్యాంకు మేనేజర్లు, అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు.

సీఎస్‌ఎల్‌ల నిర్వహణపై శ్రద్ధ చూపాలి

పెనుగొండ : వడలిలో అధ్వానంగా మారిన సామూహిక మరుగుదొడ్లను శుభ్రపరచాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్వహణ సరిగా లేక అపరిశుభ్రత తాండవిస్తోందని తెలిపారు. దీంతో ఇబ్బందికరంగా ఉందని వివరించారు. పారిశుధ్య సిబ్బంది సరిగా శుభ్ర పరచక పోవడం వలనే అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు వినియోగించే సీఎస్‌ఎల్‌ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

దళితుల హక్కుల కోసం పోరాడాలి



పెనుగొండలో సమతా సైనిక్ దళ్ సమావేశం

పెనుగొండ : దళితుల హక్కుల కోసం పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు లంకపల్లి డేవిడ్ కోరారు. బుధవారం పెనుగొండలో నిర్వహించిన సమావేశంలో ఆచంట నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ అధ్యక్షునిగా కందికట్ల మోహనరావు, ప్రధాన కార్యదర్శిగా కొనుకు శ్రీనివాస్ జెంట్రీ శ్రీను, ఉపాధ్యక్షుడుగా ఊటాల రాజశేఖర్, కార్యదర్శిగా గొగు మండల శ్యాం, తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రొద్దువాక అనిల్ కుమార్‌ను నియమించినట్టు డేవిడ్ తెలిపారు. నియోజకవర్గంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి సైనిక్ దళ్‌ను పటిష్ట పరచాలని కోరారు. ఉన్నమట్ల మునిబాబు, సైనిక్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■D.Ed SEATS కలవు LAST CHANCE D.Ed పాతబ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు.అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజ్) వివరాలకు M.V.R D.Ed కాలేజ్-అత్తిలి Contact : 94410 92044, 99086 60445. [P-856061]

■Complete B.Tech, Diploma, D/B Pharm, Any Degree, P.G., Ph.D., L.L.B., Inter, 10th in 6 months only, VJA. 9014122266 [B-581148]

■డైరెక్ట్‌ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597391]

FLAT FOR SALE

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96031 45395 [B-377]



BUSINESS OFFER

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■రూ.75000/- లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856329]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■బ్యాంకులు/సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొబడును. సంప్రదించండి : 96039 41444. [P-856328]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

EXPORT/IMPORT

■Start Export-Import Business. 3days classes (Batch 122) from 8th Sep@ VIJAYAWADA. Register today to avail offer: 8106649400. [HA-14321]

జ్యోతిష్యం

■ కుటుంబ , గృహ వాస్తు , సంతాన, వివాహ, ఉద్యోగము ,కోర్టు, ఆరోగ్య, కుటుంబంలో ఇబ్బందులు మొ॥న విషయాలు చెప్పబడును పై బాగు చేతల గురించి చూడబడును.ఇంటికి వచ్చి చెప్పబడును.శ్రీ కృష్ణ శాస్త్రి సిద్ధాంతి79972 77884. [P-872971]

■ ఏలూరు మరియు గుడివాడలోని పాలిమర్స్ ఏజెన్సీ నందు పనిచేయుటకు యువకులు కావలెను. Q: 10th , ఇంటర్, పాస్/ఫెయిల్. సంప్ర॥ 94905 14273. [P-856327]

■Direct job for freshers. Good earnings PM with free accommadation. Age : 18 to 26, Qu : Inter or any degree / Diploma ✆ 90528 88847 [B-0067]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■వైజాగ్, ఋషికొండ బీచ్ దగ్గర నూతనంగా పెట్టబోయే హోటల్‌లో పనిచేయుటకు రాజుల మాంసాహార వంటకాలు రుచికరంగా చేయగలిగిన వంటవాళ్ళు కావలెను. వివరాలకు సంప్రదించండి: 80087 67555. [R-260]

■ Hyd. లోని MMC హెల్త్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్ కావలెను. జీ: 8-12వేలు. రూం+ భోజనం ఫ్రీ. సంప్ర: RTC కాలనీ, తిరుమలగిరి, Hyd. 9000638842. [HA-9242]

■ HYDలో ఇంట్లో ఉంటూ ఇంటి పనికి/వంట పనికి & వృద్దులను/పిల్లలను చూసుకోవడానికి స్త్రీ /పురుషులు కావలెను వ॥ 20-40 సం॥ రూం +అకామిడేషన్. 9063230058/9063230059 [H-691567]

■ మా సంస్థలో ఏరియాల వారీగా సర్వే చేయుటకు (పు) కావలెను. Q : 10th Pass/Fail, వ: 18 to 23, ఆకర్షణీయమైన జీతం+ఫ్రీ రూం. ✆ 97031 64540, 86391 90509 [B-599111]

■ నిరుద్యోగులు గృహిణులు,విద్యార్థులు మీ తీరిక సమయంలో ఇంట్లో ఉంటూ SMS కంపెనీకి పార్ట్‌టైమ్, జాబ్‌చేస్తూ వారం వారం అధిక ఆధాయం పొందండి.సంప్ర: 9703513926,91609426347 [C-860784]

■పోలవరం, తాళ్ళపూడి, తిమ్మాపురం, దూబచర్ల, వెంకట్రామన్నగూడెం, నల్లజర్ల, T.P. గూడెం, పరిసర ప్రాంతాలలో ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్లు, సివిల్ వర్కర్లు కావలెను. డ్యూటీ 8గం॥, 12గం॥. జీతం: 6 నుండి 9వేలు. 9052890077/66/55. [R-860206]

■Wanted Marketing Executive to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

■Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Attractive Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Vishnu Residency, Opp : Ratna Palace Main Road, Rajamundry. For Further Details Contact : 92466 71435. [NA-7268]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలిం చిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

చెరుకు తోటలకు తెగుళ్ల బెడద


● సగానికి పైగా తగ్గిపోతున్న దిగుబడి ● వాతావరణ మార్పులతో ఉధృతి అధికం

పెరవలి :

చెరుకు తోటలకు తెగుళ్లు అధికంగా వ్యాపించడంతో దిగుబడి తగ్గే పరిస్థితి నెలకొంది. ఊహించని విధంగా ఈ ఏడాది చెరుకు పంటపై పీకపురుగు, కాండం తొలుచు పురుగు, పొలుసు పురుగు, కాటుక తెగులు, ఎర్రకుళ్లు తెగులు, మొవ్వ కుళ్లు తెగులు, తుప్పుతెగులు ఎక్కువగా ఆశించడంతో తోటలు ఎండిపోతున్నాయి. 60 టన్నుల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 25 నుంచి 30 టన్నులే దిగుబడి రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధిక వర్షాలు, వాతావరణ మార్పులతో తెగుళ్ల ఉధృతి అధికమవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నివారణ చర్యలు సరైన సమయంలో చేపట్టకపోవడంతో తెగుళ్ల ఉధృతి అధికమైందని తణుకు ఉద్యానవన అధికారిణి ఎస్.నీలిమ తెలిపారు. చెరుకు పంటపై ఆశించిన తెగుళ్ల నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.



ముక్కామలలో తెగులు సోకిన చెరుకు తోట



తీపర్రులో పీక పురుగు సోకి పాడైపోయిన చెరకు తోట



ఎర్రకుళ్లు తెగులు సోకి మచ్చలు ఏర్పడిన చెరుకు ఆకులు



మొవ్వకుళ్లు తెగులు సోకి ఎండిపోతున్న చెరుకు మొక్క

పీక పురుగు, కాండం తొలుచు పురుగు

చెరుకు నాటినప్పటి నుంచి నరికే వరకు ఈ పురుగు పైరును ఆశించే ఉంటుంది. బాలి దశలో పీకపురుగుగా కాండం ఏర్పడిన తర్వాత కాండం తొలుచు పురుగుగా రూపాంతరం చెంది పంటను నష్టపరుస్తుంది. రెక్కల పురుగు పెట్టిన గుడ్ల ఆకుల అడుగు భాగాన ఉండి వాటి ద్వారా వచ్చిన లార్వాతో ఈ పురుగులు ఏర్పడతాయి. దీని జీవితకాలం 30 రోజులు. ఈ పురుగులను నివారించడానికి విత్తనం నాటిన 30, 60, 90 రోజులకు ట్రైకోగ్రామా ఖిలోనిస్ గుడ్డు పరాన్నజీవిని ఎకరాకు 20 వేల చొప్పున 3 దఫాలుగా విడుదల చేస్తే పురుగులను తినివేస్తాయి. ఇటువంటి జీవ నియంత్రణ పద్ధతులు పాటించడం వల్ల ఈ తెగుళ్లను అరికట్టవచ్చు.

పొలుసు పురుగు

పొలుసు పురుగు చెరుకు పంట కణుపు ఏర్పడిన తర్వాత పంటను ఆశిస్తుంది. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న చేలపై దీని ప్రభావం అధికంగా ఉంటుంది. ఈ పొలుసు పురుగు నివారణకు విత్తనశుద్ధి చేసిన గడలను నాటుకుంటే తెగులును అరికట్టవచ్చు. తెగులు ఆశించి ఉంటే డైమిథోయేట్ 1.7 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే నివారణ అవుతుంది.

ఎర్రకుళ్లు తెగులు

ఈ తెగులు ఆశించిన చెరుకు గడలను చీలిస్తే పులిసిన పిండి పదార్థం లాంటి వాసన వస్తుంది. చెరకు గడల మధ్య భాగంలో తెగులు సోకిన భాగం ఎర్రగా మారి కుళ్లిపోతుంది. ఈ తెగులు సోకిన గడలు కొద్ది కాలానికే రంగు మారిపోయి మొక్క చనిపోతుంది. చెరుకు దిగుబడి, రసం నాణ్యత తగ్గిపోతాయి.

నివారణ చర్యలు

ఈ తెగులు సోకిన దుబ్బులను సమూలంగా తీసి కాల్చివేయాలి. తోటల్లో నీరు నిలువ లేకుండా చేయాలి. ఈ చేలల్లో మళ్లీ పంట వేసినప్పుడు విత్తన గడలను 52 డిగ్రీల ఉష్ణోగ్రత కలిగిన వేడినీటిలో ముంచి కార్బండజిం 0.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి 30 నిమిషాలు ఉంచాలి. ఈ తెగులు నివారణకు ఎటువంటి పురుగుమందులను వినియోగించినా ఫలితం ఉండదు.

కాటుక తెగులు

కాటుక తెగులు సోకిన మొక్కల్లో మొవ్వ నల్లగా మారుతుంది. తెగులు సోకిన కొద్దికాలానికే మొక్క చనిపోతుంది. దిగుబడి తగ్గి రసం నాణ్యత కోల్పోతుంది.

నివారణ చర్యలు

విత్తన గడలను ప్రొపికోనోజాల్ ఒక మిల్లీలీటరు లీటరు నీటిలో కలిపి ఆ ద్రావణంలో 15 నిమిషాలు ముంచి నాటుకోవాలి. ఈ తెగులు పంటపై ఆశించినప్పుడు ఆ మొక్కలను తొలగించి మిగిలిన మొక్కలకు ప్రొపికోనోజాల్ ఒక మిల్లీలీటరు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే తెగులును అరికట్టవచ్చు.

మొవ్వకుళ్ళు తెగులు

వర్షాకాలంలో ఈ తెగులు ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు సోకిన మొక్కల మొవ్వ ఆకులు తెల్లగా మారిపోతాయి. ఆకులు చిన్నగా కుచించుకుపోయి ఒకటినొకటి అంటుకుని ఉంటాయి. తెగులు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఆకులు ఉండలా చుట్టుకుని ఉండిపోతాయి. తర్వాత మొవ్వ కుళ్లిపోతే ఎదుగుదల లేక చనిపోతాయి. ఈ తెగులు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. దీని నివారణకు కార్బన్‌డజిం ఒక గ్రాము ఒక లీటరు నీటిలో కలిపి లేదా మాంకోజెబ్ 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే నివారణ అవుతుంది.

ఎరువుల యాజమాన్యం

పంట వేసిన 30, 60, 90 రోజులకు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను సమ భాగాల్లో వేయాలి. మొదటి కోటాలో నత్రజని 60 గ్రాములు, భాస్వరం 60 గ్రాములు, పొటాష్ 60 గ్రాములు సమపాలల్లో వేయాలి. 60, 90 రోజులకు కూడా ఇదే విధంగా ఎరువులను అందిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. పొటాష్‌ను చేలకు వేయకుండా నత్రజని ఎరువును వేయడం కూడా తెగుళ్ల ఉధృతికి కారణంగా పేర్కొన్నారు.

నిమ్మకాయల ధరలు

ఏలూరు(సెంట్రల్) : ఏలూరు మార్కెట్ యార్డులో బుధవారం నాటి నిమ్మకాయల ధర(క్వింటాలుకు)

గరిష్టం	:	రూ.4000
సగటు	:	రూ.2600
కనిష్టం	:	రూ.1500

కాదేది వ్యర్థం..!

- దేశంలోనే మొదటగా నరసాపురంలో మలవ్యర్థ శుద్ధి కేంద్రం
- రూ 1.20 కోట్ల బిల్‌గేట్స్ ఫౌండేషన్ నిధులతో నిర్మాణం
- అమెరికా టెక్నాలజీతో నిర్వహణ • అక్టోబర్‌లో ప్రారంభం కానున్న ప్లాంట్

నరసాపురం : దేశంలోనే మొదటిగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నరసాపురంలో మల వ్యర్థ శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. స్వచ్ఛాంధ్రమిషన్ పర్యవేక్షణలో వినియోగంలోకి రానున్న ఈ ప్లాంట్‌కు శానిటేషన్ రీసోర్స్‌పార్కుగా నామకరణం చేశారు. అక్టోబర్ నెలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మీ సెప్టిక్‌ట్యాంక్ నిండిందా అంటూ.. ఇళ్ల వద్దకు వచ్చి మలాన్ని తీసుకెళ్లే వారు. ఆ వ్యర్థాలను ఎవరూ చూడకుండా నదులు, కాలువల్లో కలిపేస్తున్నారు. దీంతో జల కాలుష్యం ప్రమాదస్థాయికి చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇలాంటి ముప్పును తప్పించడానికి అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు, కేంద్రప్రభుత్వ స్వచ్ఛ భారత్ సంకల్ప్ సంకల్పించాయి. ఈ క్రమంలో మలవ్యర్థాలను శుద్ధి చేయడంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. మలవ్యర్థం మొత్తం కార్బన్ శాతం అత్యధికంగా ఉండే ఎరువుగా మారబోతుంది.

పైలట్ ప్రాజెక్టుగా జిల్లా ఎంపిక

అమెరికాలోని బిల్‌గేట్స్ సేవాసంస్థకు చెందిన బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ మనదేశంలో మోడల్ శానిటేషన్ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. రాష్ట్రానికి సంబంధించి జిల్లాను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు మునిసిపాలిటీల్లో ప్లాంట్స్ నెలకొల్పాలని నిర్ణయించారు. అయితే పాలకొల్లు, కొవ్వూరు పట్టణాల్లో స్థల సేకరణ జరగకపోవడంతో నరసాపురంలో ప్లాంట్ నిర్మాణం ప్రారంభమైంది. బిల్‌గేట్స్ ఫౌండేషన్ ప్లాంట్ నిర్మాణానికి 1.20 కోట్ల నిధులు విడుదల చేసింది. స్వచ్ఛాంధ్ర మిషన్ పర్యవేక్షణలో


నరసాపురంలో నిర్మాణంలో ఉన్న ప్లాంట్


మలవ్యర్థాలను శుభ్రం చేసేది ఈ ట్యాంకులోనే..

పట్టణంలోని 15వ వార్డు గోదావరిగట్టున గత మే నెల 24వ తేదీన ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఇటువంటి ప్లాంట్ అమెరికాలోనే ఉంది. ఆ తరహాలోనే ఇక్కడ కూడా నిర్మిస్తున్నారు. అక్టోబర్ మొదటివారంలో ప్లాంట్‌ను వినియోగంలోకి తెస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు చెప్పారు. ఈ ఫౌండేషన్ వారు ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ బాధ్యతను బెంగళూరుకు చెందిన టైడ్ టెక్నో క్రాఫ్ట్స్ ప్రైయివేట్ లిమిటెడ్ అనే కంపెనీకి అప్పగించారు. అంతేకాకుండా ప్లాంట్ నిర్వహణలో పలు అంతర్జాతీయ సేవాసంస్థలను భాగస్వాములను చేశారు. 15 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మితమవుతున్న ఈ ప్లాంట్‌లో మొత్తం నలుగురు పని చేస్తారు. ఎకరం స్థలంలో ప్లాంట్ నిర్మిస్తారు. 30 సెంట్ల స్థలంలో ప్లాంట్, మిగిలిన 70 సెంట్లలో పార్కును అభివృద్ధి చేస్తారు. ప్లాంట్‌కు రోడ్డు సౌకర్యం, మంచినీరు, విద్యుత్ సదుపాయం మాత్రమే మునిసిపాలిటీ అందించాల్సి ఉంటుంది. మిగిలిన నిర్వహణ అంతా టైడ్ టెక్నో క్రాఫ్ట్స్ సంస్థ ప్రతినిధులు చూసుకుంటారు.

ఇలా పని చేస్తుంది

సెప్టిక్‌ట్యాంకు నుంచి సేకరించి తీసుకొచ్చిన ఘన, ద్రవ వ్యర్థాలను ప్లాంట్‌లో దశలవారీగా శుభ్రం చేస్తారు. మొత్తం ప్రక్రియ 5 గంటల్లో పూర్తవుతుంది. ద్రవరూపంలో ఉండే మురుగు శుభ్రమైన నీరుగా మారుతుంది. ఘనరూపంలో ఉండే మలవ్యర్థాన్ని నిర్దిష్ట ఉష్ణోగ్రతలో ప్లాంట్‌లో వేడి చేయడం ద్వారా వాటిలో ఉండే మలినాలు నాశనమవుతాయి. వివిధ ప్రక్రియల్లో శుభ్రం చేయడం ద్వారా తెల్లని పొడి రూపంలో ఉండే ఎరువుగా బయటకు వస్తుంది.

శానిటేషన్‌లో ఇదో విప్లవం



శానిటేషన్‌లో ఇదో విప్లవం. రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలోని 110 మునిసిపాలిటీల్లోనూ ఇటువంటి ప్లాంటులు నిర్మిస్తాం. ఇందులో తయారయ్యే ఎరువు మామూలు రసాయన ఎరువులు కంటే మంచిది. పాలకొల్లు, కొవ్వూరుల్లో కూడా ప్లాంటు ఏర్పాటుకు స్థలాలు దొరికాయి. మునిసిపాలిటీలకు ఖర్చు ఉండదు.

–డాక్టర్ సీఎల్ వెంకటరావు, స్వచ్ఛాంధ్రమిషన్, ఏపీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్

మా పట్టణానికే గర్వకారణం



బృహత్తర ప్రాజెక్ట్ దేశంలోనే ప్రయోగాత్మకంగా నరసాపురం పట్టణంలో పెట్టడం గర్వకారణం. ఇప్పటి వరకూ మలవ్యర్థాలను దొంగచాటుగా గోదావరిలో కలిపేస్తున్నారు. నది కలుషితం అవుతోంది. ఇక ఆ సమస్య ఉండదు

–పి.రత్నమాల, మునిసిపల్ చైర్‌పర్సన్

చేతితో ముట్టుకునే పనిలేదు



ప్లాంట్ అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణమవుతుంది. ప్లాంట్‌లో కేవలం నలుగురు సిబ్బంది ఉంటారు. మలవ్యర్థాన్ని చేతితో ముట్టుకునే పని ఉండదు. అంతా మిషన్‌ల ద్వారానే జరుగుతుంది. అసలు చుట్టు పక్కల వారికి కాలుష్యం అనే సమస్య ఉండదు. పైపెచ్చు ఇక్కడ తయారయ్యే ఎరువుతో పక్కన పార్కులో వివిధ రకాల మొక్కలు పెంచుతాం. పాలకొల్లు, కొవ్వూరు పట్టణాల్లో కూడా త్వరలో పనులు చేపడతాం.

–పి.లక్ష్మీప్రసన్న, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ అర్బన్ ప్లానర్

జనావాసాల్లో మద్యం షాపులు తగవు

భీమవరం టౌన్ : నివాసిత ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తొలగించాలని, బెల్టు షాపులను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డి.కల్యాణి డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో జి.విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కళ్యాణి మాట్లాడుతూ మద్యంపై యుద్ధం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా పోరాటం చేసిందన్నారు. నివాసిత ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తొలగించాలంటూ మహిళలు ఉద్యమాలు చేశారన్నారు. బెల్టు షాపులు రద్దు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఇంకా విచ్చలవిడిగా విక్రయిస్తున్నారన్నారు. ఏరులై పారుతున్న మద్యంతో అనేక పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యాచారాల కేసులు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం మద్యం ఆదాయ వనరుగా చూడకుండా నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.దుర్గ, పి.పూర్ణ, కె.నాగరత్నం, జి.ప్రశాంతి, కె.గంగారత్నం, డి.పద్మ, పి.లక్ష్మి, సుగుణ, నాగమణి పాల్గొన్నారు.

దేవుడి తోటలోకి దేవస్థానం పాఠశాల

- శరవేగంగా సాగుతున్న పనులు
- ప్రస్తుత పాఠశాల ప్రాంతంలో వాటర్ స్టోరేజ్‌కు నిర్ణయం


ద్వారకా తిరుమలలోని దేవుడితోటలో లెవెలింగ్ చూస్తున్న దేవస్థానం ఇంజినీరింగ్ సిబ్బంది

దేవరపల్లి : ద్వారకా తిరుమలలో శ్రీవారి దేవస్థానానికి చెందిన సంస్కృతోన్నత పాఠశాలను దేవుడితోటలోకి మార్చేందుకు ఆలయ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఆ తోటలో పాఠశాలను నూతనంగా నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గోదావరి జలాలను భక్తులకు అందించడంలో భాగంగా ప్రస్తుతం పాఠశాల ఉన్న ప్రాంతంలో స్టోరేజ్ ట్యాంకులను నిర్మించాలని తలపెట్టారు. ఈ క్రమంలో దేవుడి తోటలో పెరిగిన ముళ్లపొదలను తొలగించి, సర్వే, లెవెలింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇదే దేవుడి తోటలో గతంలో దేవస్థానం సిబ్బందికి క్వార్టర్స్ నిర్మించాలని అధికారులు అనుకున్నారు. ఆ తరువాత ఆ నిర్ణయాన్ని మార్చుకుని క్షేత్రంలోని ఉపాలయాలైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాలను ఈ తోటలోకి మార్చాలనుకున్నారు. అయితే ప్రస్తుతం పాఠశాల ఉన్న ప్రదేశం మంచినీటి స్టోరేజ్‌కి అనువైనది. వీటి నిర్మాణం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగమని తలచి నిరుపయోగంగా ఉన్న దేవుడి తోట ప్రాంతంలోకి ఈ పాఠశాలను మార్చేందుకు సంకల్పించారు. గ్రామ నడిబొడ్డులో ఉన్న ఈ తోటలో పాఠశాల నిర్మించడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

19 రోజుల దీక్ష సుఖాంతం

- 'పంచాయతీ' సమస్యకు పరిష్కారం
- అధికారుల హామీతో శాంతించిన సర్పంచ్, గ్రామస్తులు


ధర్మరాజుకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

భీమవరం అర్బన్ : కోమటితిప్ప నార్త్ – సౌత్ పంచాయతీ సరిహద్దులను విభజించి నూతనంగా నిర్మిస్తోన్న పంచాయతీ కార్యాలయాన్ని నిలుపుదల చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద 19 రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ముగిశాయి. దీక్ష చేపట్టిన కోమటితిప్ప గ్రామస్తులను బుధవారం తహసీల్దార్ చవ్వాకుల ప్రసాద్, ఎంపీడీవో వై.పరదేశికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తోన్న పంచాయతీ కార్యాలయాన్ని అంగన్‌వాడీ కేంద్రంగా మార్పు చేస్తామని, అంతేకాదు నూతన పంచాయతీ కార్యాలయాన్ని వెంకటతిప్పలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు దీక్షలో కూర్చున్న సర్పంచ్ నాగిడి ధర్మరాజుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వాటాల పెద్దిరాజు మాట్లాడుతూ హామీని నెరవేర్చకుంటే వివిధ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి పోరాటం చేస్తామన్నారు. దీక్షలో ఎన్.గంగయ్య దాసు, చిర్రా ఎస్సయ్య, ఎన్.నరసింహస్వామి, ఎన్.రంగారావు, బర్రె పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ. 50 వేల విలువైన గుట్కా స్వాధీనం

భీమవరం టౌన్ : స్థానిక మౌలానా అబుల్ కలాం అజాద్ మునిసిపల్ స్కూల్ సమీపంలోని ఒక దుకాణంలో రూ.50 వేల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు బుధవారం రాత్రి వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంకా ఎక్కడైన గుట్కా నిల్వలు ఉన్నాయా అని సోదా చేస్తున్నట్టు చెప్పారు.

ఒక్కో బ్యారెన్‌కు రూ.6 లక్షల రుణమివ్వండి

- వర్జీనియా రైతుల అభ్యర్థన • ఆంధ్రాబ్యాంకు డీజీఎం సానుకూల స్పందన


జంగారెడ్డిగూడెం : వర్జీనియా పొగాకు బ్యారన్ ఒక్కింటికి రూ.6 లక్షల రుణం ఇప్పించాలని రైతులు కోరారు. బుధవారం స్థానిక ఆంధ్రాబ్యాంకు కార్యాలయాన్ని డీజీఎం కె.భాస్కర్ సందర్శించిన సందర్భంగా వర్జీనియా రైతులు ఆయన్ను కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. గతంలో బ్యారన్ ఒక్కింటికి 30 క్వింటాళ్లకు గాను రూ.5.50 లక్షలు ఇచ్చేవారని, ఇప్పుడు 33 క్వింటాళ్ల వరకు పొగాకు బోర్డు అనుమతించిందని, దీనికి పెట్టుబడి నిమిత్తం రూ.6 లక్షల రుణం ఇప్పించాలని కోరారు. దీంతో డీజీఎం సానుకూలంగా స్పందించారు. రైతు సంఘం నాయకులు సత్రం వెంకట్రావు, ఉప్పల వాసుదేవరావు, వామిశెట్టి హరిబాబు, ఎస్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రాబ్యాంకు డీజీఎంను కలిసిన వర్జీనియా రైతు సంఘం నాయకులు



'హంస'తూలికా తల్పమా..

ఆహా.. ఏమి సౌధర్యం




ఆకాశమార్గాన లాహిరి..లాహిరి..

నలుగురితో నడిస్తే ఏముంటుంది.. కాస్త భిన్నంగా ఆలోచిద్దాం అను కున్నారో ఏమో.. ఆ భవన యజమానులు తమలో ఉన్న అభి'నివేశాని'కి పదును పెట్టారు. అంద మైన భవంతి నిర్మించి నీళ్ల ట్యాంకులను వినూత్న ఆకృ తుల్లో కట్టారు. దీనికి ఏలూరు, తాడేపల్లిగూ డెంలో ఉన్న 'సౌధ'ర్య దృశ్యాలే సాక్ష్యాలు..

– ఫొటోగ్రాఫర్/ సాక్షి ఏలూరు



తెల్లారింది లేవండోయ్..!



పూర్ణకుంభం.. నమోనమః



మేడపై ల్యాండింగ్

భళా ఉద్యాన

- మగ్గిన మామిడి పండ్లు
- నోరూరించే జామ్‌లు
- చవులూరించే టమాటా సాస్
- తిన్నవారికి ఆరోగ్యమే
- ఉద్యాన వర్సిటీ వినూత్న ప్రయోగం



పచ్చి మామిడి కాయలు



తాడేపల్లిగూడెం :

హానికరం కాని పద్ధతుల్లో మగ్గించిన మామిడి పండ్లు బేషుగ్గా ఆరగించొచ్చు. నోరూరించే జామ్‌లను బ్రెడ్‌పై వేసుకుని తినొచ్చు. వేడివేడి సమోసాలపై టమాటాసాస్ చిక్కగా వేసుకుని జుర్రుకోవచ్చు. ఈ పదార్థాలన్నీ వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీలో తయారుచేస్తున్నారు. రకరకాల పచ్చళ్లను వినియోగదారులకు వర్సిటీ ద్వారా అందజేస్తున్నారు. పండ్లను, తాజా కూరగాయలను వినియోగించి ఎలాంటి రసాయనాలూ లేకుండా వీటిని తయారు చేసి విక్రయిస్తున్నారు. కార్బైడ్ గ్యాస్ దుష్ప్రభావాలు లేని ఇథలిన్ గ్యాస్‌తో కమలా, మామిడి పండ్లను మగ్గిస్తున్నారు. కార్బైడ్‌తో మగ్గించిన ఫలాలు భుజిస్తే భయంకర వ్యాధుల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో హానికరం కాని ఇథలిన్ గ్యాస్‌తో మగ్గిస్తున్నారు.

కార్బైడ్ హానికరం

కార్బైడ్‌తో పండ్లను మగ్గిస్తే హానికరమని, వాటిని ఎట్టిపరిస్థితుల్లో తినొద్దని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కార్బైడ్ గాలిలోని తేమలో కలిసినప్పుడు వెలువడిన ఎసిటలిన్‌వాయువు పాస్ఫిన్, ఆర్సిన్ కలిగి ఉండటం వల్ల ఈ ప్రక్రియలో మగ్గించిన పండ్లను తిన్నవారికి అల్సర్, క్యాన్సర్, కాలేయ, మూత్రపిండ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనివల్ల తలభారంగా ఉం దీర్ఘకాలిక మత్తు (కోమా)లోకి వెళ్లి ఆస్కారం ఉంది. దీంతో సుప్రీంకో స్పందించింది. ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ ఎఫ్ఏ) 1954 చట్టం, ప్రివెన్షన్ ఆ అడల్ట్రేషన్ రూల్స్–1955 రూల్ న

సంచార సమి

ఆధునిక సమాజానికి దూరంగా అంధకారంలో జీవనం.. స్వతంత్ర భారతావని ఆవిర్భవించి 71ఏళ్లయినా అక్షర కిరణాలకు నోచని దైన్యం.. నాగరిక సమాజపు ఆటవిక పాలనకు సజీవ రూపం. హైటెక్కు తళుకుల మధ్య చిరునామా లేని బతుకు చిత్రం.. ఇదీ.. సంచార జీవితాల కథనం..

- » నిమ్న కులాల దీనగాథ
- » అస్థిరత్వం వెనుక చారిత్రక సత్యం
- » నేటికీ సిద్ధించని స్థిర జీవనం
- » బతుకు నిత్య దైన్యం
- » పట్టించుకోని పాలకులు
- » నేడు పాలకొల్లులో రాష్ట్రస్థాయి సంచార జాతుల సదస్సు

పాలకోడేరు:

చెట్టంటా.. పుట్టంటా.. రాళ్లంటా.. బతుకుతెరువు వెతుక్కుంటూ.. జీవచ్ఛవాల్లా జీవనం గడుపుతున్న సంచార జాతులు జిల్లాలో ప్రతి గ్రామంలోనూ తారసపడతారు. దినదిన గండంగా బతుకులీడుస్తున్న వీరు సంక్షేమానికి దూరంగా ఉన్నారు. దయనీయ జీవనం గడుపుతున్నారు.

గతమంతా ఘన చరిత్ర

సంచార జాతుల వెనుక ఘన చరిత్ర ఉంది. విముక్తి సంచార జాతులుగా పిలవబడే వీరు బ్రిటిష్ పాలకులు రాకముందు ఉన్న చిన్నచిన్న రాజ్యాలకు రక్షణగా ఉండేవారు. రాజులకు ప్రైవేటు సైన్యాలుగా పనిచేసేవారు. రహస్య జీవనం గడిపేవారు. సైన్యాలకు శిక్షణ, ఆయుధాల తయారీలో మెలకువలు నేర్పుతూ.. గూఢచారులుగా ఊరూరా తిరిగేవారు. రాజ్యాలను శత్రువుల బారి నుంచి కాపాడేవారు. బ్రిటిష్‌వారు వచ్చిన తర్వాత తమ ఆక్రమిత రాజ్యాల్లో జనాభా లెక్కల సేకరణ చేపట్టగా.. అప్పట్లో ఈ సైనిక శిక్షణ గుర్తించారు. వీ ఆక్రమించలేమ

1857 నుంచి

1857లో సిపాం ఇండియా కంపె రాణి చేతుల్లోకి కులాలను, గ్రా –1871 అమ బోర్న్ క్రిమినల్ అరెస్ట్ చేయడం సర్కారు దిగిం బతికిన ఈ కు గా సంచార జీ

ఉమ్మడి ఆంధ్ర

ఉమ్మడి ఆంధ్ర ముల, పెద్దింటి నెట్టికోతల, రెడ్డి కంపుమారె, పా కుంట్ల, కీర్చ,

ఉమ్మడి ఆంధ్రాలో సంచార కులాలు	జిల్లాలో సంచార జీవులు	రాష్ట్ర బడ్జెట్
500	50,000	రూ. 60,00

ర ఉత్పత్తులు


మామిడి పండ్లు

ప్రక్రియ ఇలా..

ఇక్కడకు తీసుకొచ్చిన పండ్లను నీళ్లు, వేడినీళ్లతో శుభ్రం చేస్తారు. బ్రషింగ్, డ్రయింగ్ ద్వారా ప్రాసెస్ చేస్తారు. తర్వాత గిడ్డంగులలో 52 గంటలపాటు ఉంచుతారు. అనంతరం ఇథలిన్ గ్యాస్ ద్వారా మగ్గిస్తారు.

కొత్త ఉత్పత్తులు

పండ్లను ముగ్గపెట్టడమే కాకుండా కొత్తరకం ఉత్పత్తులనూ యూనివర్సిటీ వినూత్నంగా అందిస్తోంది. జామ్, కెచప్, జామ జ్యూస్, పచ్చళ్లను ప్యాకెట్లు, సీసాలలో వినియోగదారులకు విక్రయిస్తోంది. రాష్ట్రీయ కృషి విజ్ఞాన్ యోజన కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతంగా ఉత్పత్తులను తయారుచేసి, వర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా అమ్ముతోంది.


సాస్, జామ్ తయారు చేసే యంత్రాలు


ఇథలిన్ గ్యాస్‌తో మగ్గించిన కమలాలు

వ్యాధులు
ద్రనాడీ వ్యవస్థ
...డటం,
...ళ్లడం జరిగే
...ోర్టు
అడ్మ్రేషన్ (పీ
...ఫ్ పుడ్
...ంబరు 44

(ఏఏ) ప్రకారం కార్బైడ్‌తో పండ్లను మగ్గిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ప్రత్యామ్నాయంగా ఇథలిన్ గ్యాస్‌తో పండ్లను మగ్గించే విధానం అందుబాటులోకి వచ్చింది. ఉద్యాన వర్సిటీలోని పోస్టు హార్వెస్టు టెక్నాలజీ విభాగంలో రైపెనింగ్ చాంబర్‌లు ఏర్పాటుచేసి ఈ విధానాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చారు. కమలాలు, మామిడి పండ్లను మగ్గిస్తున్నారు.


పండ్లను గ్రేడింగ్ చేసే యంత్రం




టమాటా సాస్, జామ్ బాటిళ్లు

అవగాహన కల్పిస్తున్నాం



ఇథలిన్ గ్యాస్ ద్వారా పండ్లను మగ్గించే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఒక టన్ను పండ్లను మగ్గించడానికి, 52 గంటలపాటు శీతల గిడ్డంగిలో నిల్వ ఉంచడానికి మొత్తం మూడు ప్రక్రియల నిమిత్తం రూ.3,750 వసూలు చేస్తున్నాం. కేవలం రెండు ప్రక్రియలు 52 గంటలపాటు చేస్తే రూ.2,500 వసూలు చేస్తాం. ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులకు డిమాండ్ ఉంది. ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, ప్రీ కూలింగ్ చాంబర్ కోల్డ్‌స్టోరేజ్, రైపెనింగ్ రూమ్, ప్రాసెసింగ్ హాల్, గ్రేడింగ్ వంటి ఉత్తమ పద్ధతుల ద్వారా పండ్లను మగ్గిస్తున్నాం. ప్రత్యేక యంత్రాల ద్వారా సురక్షిత మార్గాల ద్వారా ఉత్పత్తులను తయారుచేసి వినియోగదారులకు ఇస్తున్నాం. ఇథలిన్ గ్యాస్ చాంబర్ల సేవలను వినియోగించుకోవాలని రైతులను కోరుతున్నాం.

– డాక్టర్ బీవీ స్వామి, కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, పోస్టు హార్వెస్ట్ విభాగాధిపతి

ధులు

...పొందిన కులాలు దాదాపు 500 ఉన్నట్టుగా ...రిని నాశనం చేయకుండా భారత దేశం మొత్తం ...ని సుదీర్ఘ కాలం పాలించలేమని గమనించారు.

...పతనం

...యిల తిరుగుబాటు జరిగింది. 1858లో ఈస్ట్ ...నీ పాలన రద్దయి భారత దేశపు పాలన బ్రిటిష్ ... వెళ్లింది. భారతదేశ రాజులకు సహకరించే ...పులను అణిచి వేయాలని క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ ...లోకి వచ్చింది. ఈ 500 కులాల్లో పుట్టిన వారందరినీ ...స్తగా ముద్రవేసి వీరిని ఎక్కడ కనపడితే అక్కడ ..., జైల్లో పెట్టడం వంటి ఘాతుకాలకు బ్రిటిష్ ...ది. దీంతో అప్పటివరకూ గౌరవంగా, హుందాగా ...లాల వారంతా చెల్లాచెదురై చెట్టుకొకరు, పుట్టకొకరు ...వనం చేయాల్సిన దుస్థితి తలెత్తింది.

...ధలో సంచార కులాలివీ..

...ప్రదేశ్‌లో సంచార కులాలు 56 ఉన్నాయి. తెలగపా...ి గొల్ల, కింతని, కళింగ, నక్కల, పరిగిముగ్గుల, ...క్క, దొమ్మర, వడ్డి, ఉప్పర, బుడబుక్కల, వడ్డెర, ...ముల, దాసరి, జోగుల, కోయలపాడు, పిచ్చు...పెద్దబోయ, సకల, నెర్సిగారి, మొండి బండ, కంజర బట్ట, దండాసి, రెల్లి, పైడి, కొండదొర, యానాది, ఎరుకల, లంబాడి, సంఘాని, ఎదురుపాకల, బోయ, అనిపి మాల, అమరగుంట పాలెగారు, పర్యాస్, తోట నాయక్, బట్టు, మహారాష్ట్ర, జోసి నందివాలా, కాశి కావిడి, కైకాడి, ధర్వేశి, బాల సంతు, సిక్లిగర్, ఆరెమరాఠి, గౌవుని, ఓడ్, వాల్మికి పకీర్, బంజారా, పార్ధి తదితర కులాలను క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ పరిధిలోకి తీసుకొచ్చిన బ్రిటిష్ ప్రభుత్వం ఈ చట్టానికి మరింత పదును పెట్టింది. 1897, 1908, 1911, 1924ల్లో మార్పులు, చేర్పులూ చేస్తూ.. ఆ కులాల కదలికలపై నిఘా ఉంచింది. నేరస్తులుగా ముద్రవేసింది. ఇలాంటి పరిస్థితుల్లో రహస్య జీవితం గడుపుతూ తమ కులాల పేర్లు చెప్పుకోలేక ఊరి బయట గుడిసెలు వేసుకుని పరదేశీయులుగా పరిచయం చేసుకుని సంచార జీవనం గడపడం వారు అలవాటు చేసుకున్నారు.

మహామహుల పోరాటం

ఈ చట్టాల రద్దు కోసం స్వాతంత్ర్య సమరయోధులు పట్టాభి సీతారామయ్య, వెన్నలకంటి రాఘవయ్య, ఎంవీ సుబ్బారావు, టక్కర్ బాపా, పండా వెంకటప్పయ్య దంపతులు, ఎన్‌జీ రంగా, వెంకట సుబ్బారెడ్డి, పి.ముత్తు రామలింగ దేవర అవిశ్రాంతంగా పోరాడారు. కానీ ఫలితం శూన్యం. చివరకు 1952 ఆగస్టు 31న వీరిని విముక్త జాతులుగా కేంద్రం ప్రకటించింది.

సంక్షేమానికి రూ.60కోట్లు

ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంచార జీవుల సంక్షేమం గురించి పట్టించుకోలేదు. దశాబ్దాల పోరాటం ఫలితంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంచార జాతుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీఓ 15ను విడుదల చేసింది. బడ్జెట్‌లో దీనికి రూ.60 కోట్లు కేటాయించింది. అయితే ఈ నిధులు విడుదలయ్యాయన్న విషయం కూడా సంచార జాతులకు తెలీదు. వాటి అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటివరకూ తీసుకున్న చర్యలూ శూన్యం.

పోరుబాట దిశగా..

ఎన్నో ఏళ్లుగా చీకట్లో మగ్గిన జాతుల సంక్షేమం కోసం విముక్తి సంచార జాతుల సంఘం నడుం కట్టింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెండ్ర వీరన్న ఆధ్వర్యంలో గురువారం పాలకొల్లు మార్కెట్‌యార్డులో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నారు. సంఘీయులంతా ఏకతాటిపై నిలిచి సమస్యలపై గళమెత్తనున్నారు.

...లో సంక్షేమానికి
...0,00,000


ఈ'డేరా'ని బతుకులు : ఉండి రోడ్డులో సంచార జీవుల డేరాలు


చెట్టు కిందే కాపురం : భీమవరం బైపాస్ రోడ్డులో ఇలా..

ప్రధాన డిమాండ్లు ఇవీ..

- విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పదిశాతం ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలి
- జనాభాను సర్వే చేసి ప్రత్యేక కాలనీలు నిర్మించాలి
- రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వాలి
- ఉపాధి కల్పించాలి
- స్థిరమైన గుర్తింపు ఇవ్వాలి

మెరుగైన జీవనం కావాలి



మాకు ఇప్పటికీ స్థిర నివాసం లేదు. ఇల్లు లేదు. రేషన్‌కార్డు లేదు. ఆరోగ్య భద్రత లేదు. మెరుగైన జీవితం కావాలి.

– జి.కోటేశ్వరమ్మ, సంచార జీవి

పట్టించుకునేవారేరీ?



పగటి వేషాలు వేసుకుంటూ రోజుకో ఊరు తిరుగుతుంటాం. ఎక్కడ జాగా దొరికితే అదే మా ఆవాసం. మమ్మల్ని పట్టించుకునే వారు లేరు.

– వై.దుర్గారావు, సంచారజీవి

నిరీక్షిస్తున్నాం



ఒక లక్ష్యం లేని జీవితం, ఒక గమ్యం లేని ప్రయాణం మాది. చెట్ల కిందే బతుకులు ఎప్పటికైనా మా బతుకులు మారతాయని ఎదురు చూస్తున్నాం.

– శ్రీను, శ్రీదేవి దంపతులు

కాపులను బీసీల్లో చేరిస్తే సహించం



మాట్లాడుతున్న ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకరరావు

ఉంగుటూరు : కాపు కులస్తులను బీసీ జాబితాలో చేరిస్తే సంహించేది లేదని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఉంగుటూరు మండలం చేబ్రోలులో నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాంఘిక, విద్యారంగాల్లో బీసీ కులాలు వెనుకబడి ఉన్నాయని తెలిపారు. బీసీలు నష్టపోకుండా కాపులకు రిజర్వేషన్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుతున్న మాటలు బీసీలను మభ్య పెట్టడమేనని ఆరోపించారు. బీసీలకు సామాజిక న్యాయ సూత్రం ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రంగాలలో కల్పించకుండా, చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీల కోరిక చంద్రబాబు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాపులకు న్యాయం చేస్తాననటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడు నల్ల ఆనంద మెండ్యాల నాగేశ్వరావు, నగరపాటి సత్యనారాయణ, దుర్గా శ్రీనివాస్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీల పొత్తు కొనసాగుతుంది

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

తాడేపల్లిగూడెం రూరల్ : టీడీపీ, బీజేపీల పొత్తు కొనసాగిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవర్సిటీలో పలు భవనాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఘన విజయాన్ని ప్రజలు అందించారని, టీడీపీ పరిపాలనా విధానాన్ని పూర్తిగా పరిశీలించే తీర్పు చెప్పారని వివరించారు. టీడీపీ, బీజేపీలు భవిష్యత్‌లో మరింత బలంగా పనిచేసేందుకు కృషి చేస్తామన్నారు. సోమిరెడ్డి వెంట మంత్రులు పితాని సత్యనారాయణ, పైడికొండల మాణిక్యాలరావు, ఎంపీ తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఎమ్మెల్యే శివ, డీసీసీబీ చైర్మన్ ముత్యాల రత్నం, బీజేపీ నాయకులు ఉన్నారు.

2006 జాబితా ప్రకారం ప్యాకేజీకి వినతి

పోలవరం: 2006 జాబితా ప్రకారం 18 ఏళ్లు పైబడిన అందరికీ ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజ్ వర్తింప చేయాలని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం రాష్ట్ర ప్రతినిధులు జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వంశధార ప్రాజెక్టులో ఇచ్చినట్లుగా వివాహితులకూ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. పోలవరం మండలంలోని కొండరెడ్డి తెగ గిరిజనులకు వారి జీవన విధానానికి తగినట్టుగా మండలంలోనే పునరావసం కల్పించాలని కోరారు. టేకూరు, కొరుటూరు వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలన్నారు. ఒంటరి మహిళలకు, వారిపై ఆధారపడిన వారికి ప్యాకేజ్ వర్తింప చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, ఉపాధ్యక్షుడు ఎం.కృష్ణమూర్తి, వి.సుబ్రమణ్యం, ఎ.రవి, గుడెల్లి వెంకట్రావు, వి.నర్సయ్య, వై.నాగేంద్ర పాల్గొన్నారు.

రజకులకు అందని రుణాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : దరఖాస్తులు చేసుకుని ఏళ్లు గడుస్తున్నప్పటికీ రజకులకు రుణాలు మంజూరు కావడంలేదని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య ఆరోపించారు. రజకుల సమస్యలపై జిల్లా బీసీ కార్పొరేషన ఈడీ ఎన్.పుష్పలతను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా రజక సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 250 సొసైటీలు రజక గ్రూపు రుణాల కోసం దరఖాస్తు చేసుకుని ఏళ్లు గడుస్తున్నా బ్యాంకు అధికారులు అనుమతి పత్రాలు ఇవ్వడంలేదని, విశ్రాంతి భవనాలకు నిధులు మంజూరు చేయడంలేదని ఆరోపించారు. విశ్రాంతి భవనాల నిమిత్తం ఇచ్చే నిధులు రూ.3.40 లక్షలను మరో రూ.2 లక్షలకు పెంచాలని ఈడీని కోరామన్నారు. త్వరలో జిల్లా కలెక్టర్‌తో నిర్వహించే రజక సంక్షేమ కమిటీ సమావేశంలో 10 అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. జంగారెడ్డిగూడెంలో రజక కమ్యూనిటీ హాలు వివాదాన్ని పరిష్కరించాలని ఈడీని కోరామన్నారు. రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగన్న, సంయుక్త కార్యదర్శి తూటిగుంట దుర్గారావు, తూటిగుంట రాము, పొన్నాడ సత్యనారాయణ, వేములపూడి నాగరాజు, వి.శ్రీహరిరావు పాల్గొన్నారు.

మద్యం.. ప్రియం

- అమలుకాని ఎమ్మార్పీ
- క్వార్టర్ బాటిల్‌పై రూ.10 అదనపు వసూలు
- మందుబాబుల జేబులకు చిల్లు



తణుకు:

మద్యం విక్రయాల్లో ఎమ్మార్పీ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ కమిషనర్ చేసిన హెచ్చరికలు బేఖాతరవుతున్నాయి. మద్యం తమకు ఆదాయ వనరుకాదంటూ ఆ శాఖ మంత్రి ప్రకటనలు అపహాస్యమవుతున్నాయి. ఎవరెన్ని చెప్పినా మాకేంటి అంటూ మద్యం వ్యాపారులు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఎమ్మార్పీకి మించి అదనపు వసూళ్లు చేస్తున్నారు. జాతీయ రహదారికి 500 మీటర్ల లోపు మద్యం దుకాణాలు, ఎక్కడిక్కడ బెల్టు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నా.. పర్యవేక్షించాల్సిన అధికారులు కిమ్మనడం లేదు. ప్రస్తుతం పలుచోట్ల క్వార్టర్ బాటిల్‌పై రూ.10 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఈ దందా నడుస్తున్నట్టు సమాచారం. ఈ విధానాన్ని జిల్లా అంతటా విస్తరించేలా కొందరు టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారు.

అదనం మామూలే

జిల్లాలో మొత్తం 474 మద్యం దుకాణాలకు ఇప్పటి వరకు సుమారు 90 శాతం మేర దుకాణాలు ఏర్పాటు చేశారు. అనుమతులు వచ్చిన షాపుల యజమానులు సిండికేట్‌గా మారారు. దీంతో బ్రాండ్‌ను బట్టి బాటిల్‌కు రూ.20 నుంచి రూ.40 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మందుబాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ఈ దోపిడీని అరికట్టేవారే లేరా? అంటూ పలువురు వాపోతున్నారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్‌గా లక్ష్మీనర్సింహం బాధ్యతలు చేపట్టాక మద్యం సిండికేట్ల గుండెల్లో గుబులు మొదలైంది. ఆయన వచ్చిన వెంటనే ఎమ్మార్పీకు మించిన విక్రయాలపైనే దృష్టి సారించారు. అధికారులు మామూళ్లు తీసుకుని చూడనట్లు వదిలేస్తున్నారని వ్యాఖ్యలూ చేశారు. రెండు నెలల పాటు ఎమ్మార్పీకి మించిన విక్రయాలతోపాటు ముడుపుల బాగోతం ఆగింది. ప్రస్తుతం మరోసారి ఎమ్మార్పీకి మించిన విక్రయాలు ప్రారంభమయ్యాయి. జీఎస్టీ వల్ల ఎమ్మార్పీ కొత్త ధరలు బాటిల్‌పై ముద్రించకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని అధికారులు వెనకేసుకొస్తున్నారు. తణుకు, కొవ్వూరు, పెనుగొండ, పోలవరం సర్కిల్ పరిధిలో అదనపు వసూళ్లు చేస్తుండగా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఎమ్మార్పీకి మించి విక్రయాలకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటున్నట్టు సమాచారం. 'కమిషనర్ సంగతి మేం చూసుకుంటాం.. మా సంగతి మీరు చూసుకోండి' అని కొందరు నేతల ముసుగులో రంగంలోకి దిగారు.

వారిదే కీలక పాత్ర

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర రహదారుల వెంబడి ఉన్న షాపులను తొలగించాల్సి ఉన్నా ప్రభుత్వ స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చి పాలకుల మనసు మార్చడంలో జిల్లాకు చెందిన కొందరు కీలక భూమిక పోషించారు. రాష్ట్ర రహదారులను జిల్లా ప్రధాన రహదారులుగా మార్చి సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం పక్కన పెట్టేందుకు దోహదపడ్డారు. మద్యం వ్యాపారంలో చక్రం తిప్పుతున్న కొందరు వ్యూహాత్మకంగా అడ్డంకులు తొలగించుకుంటున్నట్లు సమాచారం. మద్యం షాపుల ఏర్పాటుపై పెద్ద ఎత్తున మహిళలు ఆందోళనలు చేసినా ప్రభుత్వం మద్యం వ్యాపారులకే బాసటగా నిలిచింది. ఇళ్లు, పాఠశాలలు, ఆలయాల మధ్యనే షాపులు ఏర్పాటు చేసుకునేలా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు కమిషనర్ లక్ష్మీనర్సింహం రాకతో ఈసారి ఎమ్మార్పీ మించి విక్రయాలకు బ్రేక్ పడుతుందని అందరూ భావించారు. అందుకు తగినట్లుగా ఎక్కడైనా ఎమ్మార్పీకి మించి విక్రయాలు చేపట్టినా, ముడుపుల భాగోతం నడిచినా తనకు ఫోన్‌లో ఫిర్యాదు చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అయితే కమిషనర్ సంగతి చూసుకుంటామనుకున్నారో ఏమో తెలియదు గానీ నేతల కనుసన్నల్లో మరోసారి ఎమ్మార్పీకి మించిన విక్రయాలకు తెరలేపారు.

చర్యలు తీసుకుంటాం

ఎమ్మార్పీకి మించి అదనంగా వసూలు చేయకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాం. అన్నిచోట్లా ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటుచేశాం. ఎక్కడైనా వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉంటే చర్యలు తప్పవు.

– కె.శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, భీమవరం

ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ పాత్ర అమోఘం



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుబ్బారావును సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం : స్వాతంత్ర్య పోరాటం, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ, విశాఖ ఉక్కు పోరాటంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ పాత్ర అమోఘమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుబ్బారావు అన్నారు. భీమవరం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విజ్ఞాన శిక్షణా తరగతుల్లో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. 1936 ఆగస్టు 12న ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ నేటి వరకూ విద్యార్థి సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యా సంస్థలను పటిష్టం చేయకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తోందని సుబ్బారావు విమర్శించారు. జీఓ 29ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సుబ్బారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి డేగ ప్రభాకరరావు, నెక్కంటి సుబ్బారావు, చెల్లబోయిన రంగారావు, ఎ.అప్పలస్వామి, వై.శంకర్, ఎం.సీతారాం ప్రసాద్, కవిశెట్టి వెంకట్రావ్, ఎం.లక్ష్మీపతి, కిల్లరి మల్లేశ్వరరావు, కముజు, స్వర్ణ, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

పంటల మద్దతు ధరకు చట్టం తేవాలి



మాట్లాడుతున్న కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

ఉంగుటూరు : కౌలు రైతులు, రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేలా చట్టం తేవాలని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం సంక్షోభం –కౌలు రైతుల స్థితిగతుల అనే అంశంపై కైకరం తూర్పు వీధిలో కౌలు రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏటా వివిధ పంటలకు ప్రకటిస్తున్న మద్దతు ధర ఉత్పత్తి కంటే తక్కువ ఉంటుందని, వ్యాపారులు, కమీషన్‌దారు, దళారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి స్వామినాధన్ కమిషన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధరలు పెంచాలన్నారు. కౌలు రైతులందరికి చట్టం ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని కోరారు. మండల సంఘం కార్యదర్శి కొర్ని అప్పారావు, చిట్టా వీర్రాజు, అల్లూరి గోవిందరావు, ఎన్.పెద్దిరాజు పాల్గొన్నారు.

వీఆర్ ఎస్సైలకు తాత్కాలిక పోస్టింగ్‌లు

ఏలూరు (సెంట్రల్) : వీఆర్‌లో ఉన్న తొమ్మిది మంది ఎస్సైలను జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు ఆటాచ్మెంట్ చేస్తూ జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్.సత్యాసాయిని భీమవరం 1 టౌన్, కె.రామకృష్ణ దేవరపల్లి, ఆర్.సత్యనారాయణ డీఎస్‌బీ (స్పెషల్ బ్రాంచ్), ఎండీ రిజ్వాన్ డీసీఆర్‌బీ, హెచ్ రెహమాన్ పాలకొల్లు, ఆర్వీ రమణ ఏలూరు సీసీఎస్, జి.ప్రభువరం తణుకు టౌన్, డి.ధనమ్మ మహిళా పోలీసుస్టేషన్ ఏలూరు, కె.నరసింహమూర్తిని ఏలూరు త్రీటౌన్ స్టేషన్‌లో పోస్టింగ్‌లిచ్చారు.

ముక్కు మూసుకోవాల్సిందే!

- రైళ్లలో పరిశుభ్రత కరువు
- పాసింజర్ రైళ్లను పట్టించుకోని అధికారులు
- అసౌకర్యానికి గురవుతున్న ప్రయాణికులు




ప్రయాణికులతో కిక్కిరిసిన పాసింజర్ రైలు బోగీ, నరసాపురం పాసింజర్ రైలులో ట్యాంకు నుంచి కారుతున్న నీరు

తణుకు:

రైలు ప్రయాణాల్లో ఆహ్లాదంగా గడపాల్సిన ప్రయాణికులు ఆహాకారాలు పెడుతున్నారు. సుఖవంతంగా గమ్యస్థానాలకు చేరాల్సిన వారు ముక్కు మూసుకుని ప్రయాణిస్తున్నారు. బోగీలలో పరిశుభ్రత లేకపోవడమే ఇందుకు కారణం. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎంతోకొంత పరిశుభ్రత పాటిస్తున్నా పాసింజర్ రైళ్లను పట్టించుకునే నాథుడు లేడు. ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పోల్చితే పాసింజర్ రైళ్ల ద్వారా సుమారు 80 శాతం ఆదాయం రైల్వేశాఖకు సమకూరుతున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పాసింజర్ రైళ్ల బోగీల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు దృష్టి సారించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోగీలను యాచకులు శుభ్రపరిచి ప్రయాణికుల నుంచి డబ్బులు ఆశిస్తున్నారంటూ ఇటీవల రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం విమర్శించిన విషయం విదితమే.

ఆదాయం ఘనం.. అయినా నిర్లక్ష్యం

స్వచ్ఛభారత్ పేరుతో రైల్వేశాఖ ఇటీవల ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించింది. ఇందులో భాగంగా రైల్వే స్టేషన్ పరిసరాలు ముఖ్యంగా ప్లాట్‌ఫారం, మరుగుదొడ్లతోపాటు బోగీల్లో పరిశుభ్రత పాటించాలని సూచించింది. అయితే స్వచ్ఛ భారత్ ప్రచారానికే పరిమితమైందని పలువురు ఆరోపిస్తున్నారు. మన జిల్లా మీదుగా నిత్యం 136 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిలో సుమారు 40 పాసింజర్ సర్వీసులు. జిల్లా నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం 1.50 లక్షల మంది ప్రయాణిస్తుండగా, కేవలం పాసింజర్ రైళ్లలో 1.20 లక్షల మంది రాకపోకలకు సాగిస్తున్నారు. వీరి ద్వారా రోజుకు రూ.50 లక్షల ఆదాయం రైల్వేశాఖకు సమకూరుతోంది. ఇంత ఆదాయాన్ని గడిస్తున్నా రైళ్లలో కనీస సదుపాయాలు కల్పించడంలో ఆ శాఖ విఫలమవుతోంది. నీటి వసతి లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్ని పాసింజర్ రైళ్లలో మరుగుదొడ్లు సదుపాయం లేకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. రాజమండ్రి నుంచి నరసాపురం వెళ్లే పాసింజర్ రైలు పైభాగంలోని ట్యాంకు నుంచి నీరు జల పాతంలా కారుతుండటంతో ఇటీవల ప్రయాణికులు రైలెక్కేందుకు ఇబ్బందులు పడ్డారు. దీనిపై కొందరు ప్రయాణికులు రైల్వే అధికారుల దృష్టికి తీసికెళ్లినా ఫలితం లేదు. గతంలో పాసింజర్ రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. ప్రయాణికులు ఫిర్యాదు చేసినా కనీసం మృతదేహాన్ని కిందికి దించేందుకు సిబ్బంది ముందుకు రాలేదు. పాసింజర్ రైళ్లపై నిర్లక్ష్యం తగదని ప్రయాణికులు వాపోతున్నారు.



తణుకు రైల్వే స్టేషన్‌లో ఆగిన పాసింజర్

జనరల్ బోగీలకు డిమాండ్

సాధారణంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలకు డిమాండ్ ఎక్కువ. ఒక్కో ఎక్స్‌ప్రెస్ రైలులో రెండు నుంచి నాలుగు బోగీలు మాత్రమే జనరల్‌వి ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. జనరల్ బోగీలో 72 మంది ప్రయాణం చేయడానికి వీలుగా సీట్లు ఉంటాయి. అయితే సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో మాత్రం ఇలాంటి బోగీలో 200 నుంచి 300 మంది ప్రయాణిస్తుంటారు. పండుగలు, వేసవి సీజన్‌లో అయితే ఈ సంఖ్య రెట్టింపవుతుంది. మహిళలు, వికలాంగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోగీల్లో సైతం ఎక్కేందుకు ప్రయాణికులు పోటీ పడుతుంటారు. ఒక్కోసారి ట్యాంకుల్లో నీరు లేక రాత్రి సమయాల్లో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతుంటారు. జనరల్ బోగీల్లో కాలు మోపేందుకు సైతం వీలుపడని పరిస్థితుల్లోనే ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. జనరల్ బోగీల సంఖ్య పెంచాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం ఉండటంలేదు.

పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

రైళ్లలో పరిశుభ్రత పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పాసింజర్ రైళ్లలో ప్రయాణమంటేనే జంకుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ల మాదిరిగా పాసింజర్ రైళ్లను తరచూ శుభ్రం చేస్తుండాలి. ముఖ్యంగా నీటి వసతిపై అధికారులు దృష్టి సారించాలి.

– కోనాల భీమారావు, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, తణుకు

ధర్నాలతో దద్దరిల్లిన ఐటీడీఏ

బుట్టాయగూడెం : స్థానిక ఐటీడీఏ బుధవారం ధర్నాలతో దద్దరిల్లింది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమకు న్యాయం చేయాలని, సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (కుకునూరు), ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులైన వేలేరుపాడు, కుకునూరు మండలాల నిర్వాసిత గిరిజనులందరినీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీల జాబితాలో చేర్చాలని న్యూడెమోక్రసీ నాయకుడు ఎస్కే గౌస్ డిమాండ్ చేశారు. బతికున్న వారిని చనిపోయినట్టు, బతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని అనర్హులుగా నమోదు చేయడం సరికాదని అన్నారు. 18 ఏళ్లు దాటిన యువతులను, 21 ఏళ్లు దాటిన యువకులకు ప్యాకేజీ వర్తింపజేయాలన్నారు. ముంపు బాధితులకు బుట్టాయగూడెం మండలం దొరమామిడిలో ఇచ్చిన భూముల్లో హద్దులు చూపించాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని గౌస్ డిమాండ్ చేశారు. ధర్నాలో నాయకులు బి.సత్యనారాయణ, పూనెం లక్ష్మణ పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేకంగా భూసేకరణ

పోలవరం ప్రాజెక్టు, జల్లేరు నిర్వాసితుల కోసం గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా భూసేకరణ చేయడాన్ని ఏపీ గిరిజన సంఘం, గిరిజన సంఘాలు తప్పుపట్టాయి. ఈ మేరకు ఐటీడీఏ వద్ద గిరిజనులు ధర్నా చేశారు. గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికారులు పోలవరం నిర్వాసితులకు భూసేకరణ చేపట్టారని, 1/70కి విరుద్ధంగా భూములు సేకరించడం వల్ల కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని ఆ సంఘం నాయకుడు కాకి మధు ఆరోపించారు. బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో భూ సేకరణలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ పి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పోలోజు నాగేశ్వరరావు, గుడెల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యత



సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఎస్ రావత్

ఏలూరు (మెట్రో) : విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని విద్యాశాఖ, హాస్టల్ వెల్ఫేర్ అధికారులను సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్ కోరారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన వసతిగృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీలకు సివిల్ సప్లయిస్ ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరా వర్క్‌షాపులో రావత్ పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా అనేక పథకాలు అమల్లో ముందంజలో ఉందన్నారు. విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడంలోనూ ముందుండాలని సూచించారు. జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పౌరసరఫరాల ద్వారా పప్పులు, బియ్యం, నూనెలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, వసతిగృహాలు, అంగన్‌వాడీలకు రూ.34 లక్షల విలువైన 13 రకాల కూరగాయల విత్తనాలను సరఫరా చేశామన్నారు. కాయగూరలు, ఆకుకూరలు పండించి మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు ద్వారా ఎప్పటికప్పుడు నిత్యావసరాలు అందిస్తున్నామని తెలిపారు. సదస్సులో సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఎం.రామారావు, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి వి.రాములు, ఏపీస్టేట్ సివిల్ సప్లయిస్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రూ.30 కోట్లతో పుంత రోడ్లు

ఏలూరు(మెట్రో): జిల్లాలో రూ.30 కోట్లతో పుంత రోడ్ల నిర్మాణానికి త్వరలో ప్రణాళిక అమలు చేస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు చెప్పారు. స్థానిక జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో 8 మందికి కారుణ్య పద్ధతి ద్వారా ఉద్యోగ నియామక పత్రాలను ఆయన అందించారు. వ్యవసాయోత్పత్తులను మార్కెట్‌కు తరలించాలన్నా, రైతు ఇంటికి చేర్చాలన్నా సరైన రోడ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 44 శాతం మెటీరియల్, 56 శాతం ఉపాధి కూలి ప్రాతిపదికన పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి రూ.50 కోట్లతో ప్రతిపాదనను ముఖ్యమంత్రికి అందించనున్నట్టు చైర్మన్ వెల్లడించారు.

ఇసుక మాఫియాపై ఉక్కుపాదం



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

ఏలూరు (మెట్రో) :

ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుస్తోన్న ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని భూగర్భ గనులు, పోలీస్ అధికారులను కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం ఇసుక విధానంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించిన రేట్లకంటే ఎక్కువకు ఇసుకను విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ రవిప్రకాశ్ మాట్లాడుతూ పోలీస్, భూగర్భ గనుల శాఖాధికారులు సమన్వయంతో ఇసుక అధిక ధరలను అరికట్టాలన్నారు. సమావేశంలో మైనింగ్ ఏడీ సి.మోహనరావు, ఏజీ జి.కృష్ణమూర్తి, నరసాపురం సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఆర్డీఓలు జి.చక్రధరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

- జిల్లాలో నీటి పరిరక్షణ కార్యక్రమాలు నత్తనడకన సాగుతున్నాయని కలెక్టర్ భాస్కర్ అన్నారు. ఎన్టీఆర్, నీరు–మీరు, నీరు–చెట్టు కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. గోదావరి పక్కనే ఉన్న మన జిల్లా పట్టిసీమకు 80 టీఎంసీల సాగు, తాగునీరు అందిస్తున్నప్పటికీ 30 సెంటీమీటర్లు కురిసే అనంతపురం జిల్లాతో సమానంగా ఉందన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోవడానికి అధికారుల తీరే కారణమని, ఇది సరికాదని అన్నారు. డ్వామా ద్వారా 82, ఇరిగేషన్ ద్వారా 30 చెక్ డ్యాములు నిర్మాణ పనులను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హనుమాన్ జంక్షన్ నుంచి రావులపాలెం వరకూ రోడ్ల డివైడర్ల మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సమావేశంలో డ్వామా పీడీ ఎం.వెంకటరమణ, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్, అటవీశాఖాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులను చైతన్యవంతులను చేయాలని అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ప్రాధాన్యతా రంగాల శాఖల పనుల తీరుపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు, పంటల సాగుపై చర్చించారు.

సోపానంలో బయోమెట్రిక్ తిప్పలు



అర్ధరాత్రి వరకూ వేచి ఉన్న మహిళలు



పెనుగొండలో బయోమెట్రిక్ హాజరుకు వికలాంగుడిని మోసుకొస్తున్న స్నేహితులు

పెనుగొండ : మొన్న పింఛను, నిన్న రేషన్, నేడు స్వయం సోపానం లబ్ధిదారులకు బయో మెట్రిక్ తిప్పలు తప్పడం లేదు. వేలిముద్రలు సేకరించడం కోసం సంవత్సర కాలంగా అధికారులు నానా అవస్థలు పడుతున్నా. చివర కు స్వయం ఉపాధి సోపానంలో ఎంపిక కావాలంటే బయోమెట్రిక్ తప్పని సరంటూ రాష్ట్ర ప్రభుత్వం హుకుం జారీచేయడంతో అధికారులు, లబ్ధిదారులు నానా అవస్థలు పడ్డారు. అర్ధరాత్రి వరకూ వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక అధికారులైతే తెలవార్లూ కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్వయం ఉపాధి సోపానంలో రుణాలు మంజూరు చేయడానికి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరడంతో పెనుగొండ మండలంలో 2,118 మంది దరఖాస్తు చేసుకొన్నారు. క్రిస్టియన్ మైనారిటీలు రెండు యూనిట్లకు 05 దరఖాస్తులు, మైనారిటీలు రెండు యూనిట్లుకు 18 దరఖాస్తులు, ఎస్సీ కార్పొరేషన్‌లో 141 యూనిట్లకు 303 దరఖాస్తులు, బీసీ కార్పొరేషన్ 131 యూనిట్లకు 365 దరఖాస్తులు, కాపు కార్పొరేషన్‌లో 150 యూనిట్లకు 1,397 దరఖాస్తులు, ఎస్టీలు ఒక యూనిట్‌కు 30 దరఖాస్తులు అందాయి. వీరికి ఈ నెల 19 నుంచి 29 వరకూ బ్యాంక్ అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తుదారుడు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూకు హజరైనా బయోమెట్రిక్ హాజరు వేయకపోతే ఎంపిక చేయడం కుదరంటూ ఆదేశాలు జారీచేయడంతో నానా అవస్థలకు గురయ్యారు. గ్రామీణ ప్రాంతం కావడంతో నెట్‌వర్క్ ఇబ్బందులు, లబ్ధిదారులు చేతి వృత్తులవారైతే వేలిముద్రలు చెరిగి ఉండే అవకాశాలు ఉండడంతో ట్యాబ్‌లు మొరాయించి పట్టుమని పదిమందికి తీయడానికి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు వికలాంగులైనా ట్యాబ్ దగ్గరకు వచ్చి బయోమెట్రిక్ హాజరు ఇవ్వాల్సి రావడంతో వారు పడ్డ అవస్థలు వర్ణనాతీతం. మహిళల సంగతైతే సరేసరి.. అర్ధరాత్రి వరకూ వేచి ఉండాల్సి వచ్చింది. బయోమెట్రిక్ హాజరు తీసుకోవడానికి అధికారులు అర్ధరాత్రి వరకూ కుస్తీ పట్టి, వాటిని సరిచూసుకోవడానికి తెల్లవార్లు కార్యాలయాల్లోనే ఉండాల్సి వచ్చింది. దీంతో ఇంటర్వ్యూలు నిర్వహించిన 10 రోజులూ బయోమెట్రిక్ తిప్పలు తప్పలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల సంతకాలు స్కానింగ్ చేసే ప్రక్రియను మార్చి, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరనడంతో అందరూ అవస్థలు పడ్డారు. తదుపరి ఎంపికలో లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

సుగర్ ఫ్యాక్టరీని తెరిచి కార్మికులను ఆదుకోండి

పోడూరు : చాగల్లు సుగర్ ఫ్యాక్టరీని తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ జిల్లానాయకుడు కె.గోపాల్ డిమాండ్ చేశారు. కొమ్ము చిక్కాలలో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణను సీఐటీయూనాయకులు కలిసి కోరారు. చాగల్లు సుగర్ ఫ్యాక్టరీలో దాదాపు 1000 మంది కార్మికులు పనిచేస్తున్నారని. ఈ ఏడాది జనవరిలో ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల వారందరూ ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని వారు మంత్రి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు 10 నెలల వేతన బకాయిలు, బోనస్ బకాయిలు చెల్లించాలని, వాటిని వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని గోపాల్ తదితరులు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనాలు



పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న మంత్రి పితాని సత్యనారాయణ



నిమజ్జనానికి తరలివెళుతున్న ఆచంట నటరాజ్ థియేటర్ సమీపంలోని విగ్రహం

పెనుగొండ :

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుల నిమజ్జనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సిద్ధాంతం చింతలవారి పాలెంలో గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, విచిత్ర వేషదారణలతో గ్రామోత్సవం చేశారు. ఘటాల దిబ్బలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవం నిర్వహించారు. వడలి తూర్పు వీధి గౌడ రామాలయం వద్ద గణపతిని గ్రామోత్సవం నిర్వహించి సిద్ధాంతం వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు. బుట్టబొమ్మలు, ప్రత్యేక అలంకరణల వేషధారులు ఆకట్టుకున్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ రొంగల రవికుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికిరెడ్డినానాజీ, ఎంపీటీసీ పోడూరి సత్యనారాయణ, గాజుల పుల్లారావు, తిరుపతి వెంకటేశ్వరరావు, రొక్కాల సురేష్, సిద్ధాంతంలో దొంగ సత్యం, బొక్కా సత్తిపండు, కౌరు శ్రీరామమూర్తి, శీలం ఏడుకొండలు, కౌరు విష్ణుమూర్తి, కొప్పిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గణపతులను దర్శించుకున్న మంత్రి పితాని

గణపతి నవరాత్రి పురస్కరించుకు ని మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ బుధవారం దర్శించుకున్నారు. పెనుగొండలో గాంధీ బొమ్మల సెంటర్, చలుమూరి కాంప్లెక్స్, వేంద్రవారి వీధి, కంచికామాక్షి ఆలయం వద్ద గణపతులకు పూజలు నిర్వహించారు.

వేడుకగా నిమజ్జనాలు

ఆచంట : వినాయకచవితి వేడుకలలో భాగంగా బుధవారం ఆచంట కాపుల వీధి రంగావిగ్రహం వద్ద, నటరాజ్ థేయేటర్, ముత్యాలమ్మచెరువుగట్టు వద్ద ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను కోడేరులోని వశిష్ట గోదావరిలో నిమజ్జనం చేశారు. గరగనృత్యాలు, యువకుల కోలాహలం మధ్య స్వామి నిమజ్జనోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. ఆచంట కొత్తూరులోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయం వద్ద అన్న సమారాధన చేశారు. రావిగుంటలోని కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయం వద్ద వేడకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో స్వామి వారి నిమజ్జనోత్సవాల సందర్భంగా గ్రామోత్సవాలు వేడుకగా సాగాయి.

ఊరూరా నిమజ్జనాలు

పెనుమంట్ర : పెనుమంట్ర మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వినాయక విగ్రహాల నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక వాహనాల్లో అమర్చిన విగ్రహాలను గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఆలమూరులో సన్నాయి మేళాలు, బాణసంచా కాల్పులు, తీన్‌మార్ నృత్యాల మధ్య కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రాపాక పంట కాలువలో స్వామి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. పెనుమంట్ర , మల్లిపూడి, మార్టేరు, నెలమూరు తదితర గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నసమారాధనలు చేశారు.

జిన్నూరుపాలెంలో

పోడూరు : జిన్నూరుపాలెంలో వినాయక నిమ్మజ్జనోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక వినాయక యూత్ ఆధ్వర్యంలో ఇక్కడ గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. బుట్టబొమ్మలు, తీన్‌మార్ వాయిద్యాలతో వైభవంగా జరిగింది. గురువారం సాయంత్రం అన్న సమారాధన నిర్వహించనున్నారు.



సిద్ధాంతం చింతలపాలెంలో గణేశుని గ్రామోత్సవం



జిన్నూరుపాలెంలో వినాయక నిమ్మజ్జన ఊరేగింపు

వారధి నిర్మించేదెప్పుడు !

పెనుగొండ : నరసాపురం కాలువపై పెనుగొండలో శిథిలావస్థకు చేరిన వంతెన నిర్మాణం చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి వెంకటేశ్వరరావు పెదకాపు విజ్ఞప్తి చేశారు. పెనుగొండంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుని, రాకపోకలు నిషేదించడంతో పరిసర ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తాత్కాలిక బెయిలీ బ్రిడ్జి ఏర్పాటు చేసినా పూర్తిస్థాయిలో ఉపయోగపడడం లేదన్నారు. దీంతో కాకిలేరు, కంతేరు, పెనుగొండలో శివారుప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. బ్రిడ్జిపై రాకపోకలు నిషేదించి రెండేళ్లు కావస్తున్నా ఇప్పటికీ నిర్మాణం చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు.

కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

పెనుగొండ : చినమల్లం–కొడమంచిలి మధ్య పంటకాలువపై కల్వర్టు నిర్మాణం చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. సిద్ధాంతం–కొడమంచిలి రహదారి నిర్మాణం చేసినా కల్వర్టు నిర్మాణం చేపట్టలేదన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రాత్రి వేళల్లో మరీ ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు.

వెండితెర



ఆచంట

కల్యాణచక్రవర్తి	:	జయజానకి నాయక

పెనుగొండ

మినర్వా	:	నేనే రాజు నేనే మంత్రి

వల్లూరు

విజయకృష్ణ	:	వివేకం, ఆనందోబ్రహ్మ

పాలకొల్లు

గీతా అన్నపూర్ణ	:	నేనే రాజు నేనే మంత్రి
మారుతి	:	లై
దాసరి మినీ	:	దువ్వాడ జగన్నాథం
శ్రీనివాస డీలక్స్	:	జయ జానకి నాయక
శ్రీనివాస మినీ	:	నిన్ను కోరి
శ్రీనివాస డీటీఎస్	:	గ్రీన్‌కార్డు
రంజని	:	దర్శకుడు

తణుకు

శ్రీలక్ష్మి	:	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	:	లై
నరేంద్ర	:	నేనేరాజు నేనే మంత్రి
మినీ నరేంద్ర	:	శమంతకమణి
వెంకటేశ్వర	:	ఆనందో బ్రహ్మ
ప్రత్యూష	:	ఫిదా, దర్శకుడు
శ్రీ చిత్ర	:	అనబెల్

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
   1) బెంగాలీ 2) సంస్కృతం
   3) కన్నడం 4) మరాఠి
2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) బెంగాల్ 4) కర్ణాటక
3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
   1) కనోజ్ 2) త్రిపురి
   3) మౌంట్ అబూ 4) ఢిల్లీ
4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
   1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
   3) పొయ్యి సుంకం
   4) తురుష్క దండన సుంకం
5. కింది వాటిలో చాంద్‌బర్ధాయ్ హిందీలో రాసిన గ్రంథం?
   1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
   3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ
6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
   1) సోలంకీలు 2) చౌహాన్‌లు
   3) చందేలులు 4) గహద్వాలులు
7. కింది వాటిలో సరైన జత ఏది?
   1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
   2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
   3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
   4) పైవన్నీ సరైనవే
8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
   1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
   3) ఫిరదౌసి 4) లేన్‌పూల్
9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

   1) i-a, ii-b, iii-c, iv-d, v-e
   2) i-e, ii-d, iii-a, iv-b, v-c
   3) i-a, ii-d, iii-c, iv-b, v-e
   4) i-e, ii-d, iii-a, iv-b, v-c
10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
    1) శీలమహాదేవి 2) సంయుక్త
    3) మాచల్దేవి 4) పద్మిని
11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
    1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
    3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194
12. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
    2) షానామా – ఫిరదౌసి
    3) జగన్నాథాలయం – భువనేశ్వర్
    4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్
13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
    1) గజనీ మహమ్మద్
    2) మహమ్మద్ ఘోరి
    3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు
14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
    1) ధారానగరం 2) ఢిల్లీ
    3) అజ్మీర్ 4) జోధ్‌పూర్
15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
    1) జనానా 2) జిజియా
    3) జౌహార్ 4) సల్లేఖన
16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
    1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
    3) యోగా అంశాలు
    4) అలంకారశాస్త్ర అంశాలు
17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
    1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
    3) విజయసేనుడు 4) జయసింహుడు
18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
    1) సూర్యాలయం (మెంఢోరా)
    2) సూర్యాలయం (అల్మోరా)
    3) సూర్యాలయం (కోణార్క్)
    4) కైలాసనాథాలయం (ఎల్లోరా)
19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
    1) మహాయానం 2) హీనయానం
    3) తాంత్రికయానం 4) వజ్రయానం
20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
    1) ఆదిశంకరాచార్యులు
    2) రామానుజాచార్యులు
    3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు
21. 'ప్రతీహారులు' అంటే..?
    1) శిల్పులు 2) వ్యాపారులు
    3) నావికులు 4) ద్వార పాలకులు
22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
    1) రాయచూర్ 2) కనోజ్
    3) ఢిల్లీ 4) నవద్వీపం
23. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
    2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
    3) ఉడిపి – కర్ణాటక
    4) విఠలాలయం – హంపీ
24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
    1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
    3) సోలంకీలు 4) పరమారులు
25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
    1) చాంద్‌బర్ధాయ్ 2) జె.ఎన్. సర్కార్
    3) కల్హణుడు
    4) మామిడిపూడి వెంకటరంగయ్య
26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
    1) స్వయంవర వివాహం
    2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
    4) ప్రజాపత్య వివాహం
27. మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
    1) రాణీబాయి 2) పరిమళదేవి
    3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని
28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
    1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
    3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు
29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
    1) కనోజ్ 2) మధుర
    3) ముల్తాన్ 4) స్థానేశ్వరం
30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
    1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
    3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025
31. కింది వాటిలో సరైంది ఏది?
    1) కితాబ్–ఉల్–యామిన్ని గ్రంథం – ఉత్బి
    2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
    3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
    4) పైవన్నీ సరైనవే
32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
    1) జయపాలుడు 2) ఆనందపాలుడు
    3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు
33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
    1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
    3) ద్రావిడ 4) గోథిక్
34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

    1) i-e, ii-a, iii-d, iv-c, v-b
    2) i-c, ii-e, iii-b, iv-a, v-d
    3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
    4) i-b, ii-c, iii-a, iv-e, v-d
35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
    1) హరిసింగ్
    2) లలితాదిత్య ముక్తాపీడుడు
    3) బాలాదిత్య 4) జయపాలుడు
36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
    3) జైపూర్ 4) జోధ్‌పూర్
37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
    1) శ్రీహర్షుడు 2) దండి
    3) పద్మగుప్తుడు 4) కల్హణుడు
38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
    1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
    3) వరుణుడు 4) బ్రహ్మ
39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
    1) ఛంధేల 2) సోలంకీ
    3) పాల 4) పరమార
40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
    1) జె.ఎన్. సర్కార్
    2) రాధాకుముద్ ముఖర్జీ
    3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్
41. హర్షుడి పాలనాకాలం ఏది?
    1) క్రీ.శ. 606 - 647
    2) క్రీ.శ. 606 - 656
    3) క్రీ.శ. 606 - 666
    4) క్రీ.శ. 600 - 647
42. 'సూర్య శతకం' రాసిందెవరు?
    1) బాణుడు 2) మతంగ దివాకరుడు
    3) భర్తృహరి 4) మయూరుడు
43. కింది వాటిలో సరికాని జత?
    1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
    2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
    3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
    4) కాదంబరి గ్రంథం – బాణుడు
44. హర్షుడి తొలి రాజధాని ఏది?
    1) కనోజ్ 2) ఉజ్జయిని
    3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం
45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
    1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
    3) సి–యూ–కి 4) ఫో–కో–కి
46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
    1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
    3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు
47. హర్షుడి వంశం ఏది?
    1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
    3) ప్రతీహార 4) గహద్వాల
48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
    1) నాగానందం 2) చండీ శతకం
    3) రత్నావళి 4) ప్రియదర్శిక
49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
    1) యమున 2) గోమతి
    3) నర్మద 4) కావేరి
50. 'రాజశ్రీ' ఎవరు?
    1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
    3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి
51. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
    2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
    3) గృహవర్మ – మౌఖరి వంశం
    4) పైవన్నీ సరైనవే
52. జతపరచండి.

    పదజాలం
    i) రాజస్తానీయ
    ii) మహాబలాధీకృత
    iii) భాండాగారాధీకృత
    iv) తుల్యమేయ
    v) ధ్రువాధికరణ

    అర్థం
    a) కోశాధికారి
    b) అమ్మకం పన్ను
    c) పన్ను వసూలు చేసే అధికారి
    d) సేనాపతి
    e) విదేశీ వ్యవహారాలు

    1) i-e, ii-d, iii-c, iv-b, v-a
    2) i-e, ii-b, iii-c, iv-d, v-a
    3) i-c, ii-d, iii-a, iv-b, v-e
    4) i-e, ii-d, iii-a, iv-b, v-c
53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
    1) ఉల్లి, వెల్లుల్లి
    2) మిరపకాయ, కందిపప్పు
    3) అల్లం, మెంతులు
    4) పెసరపప్పు, మినప పప్పు
54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
    1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
    3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు
55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) కనోజ్ 2) అజ్మీర్
    3) ప్రయాగ 4) శ్రీనగర్
56. హర్షుడి తండ్రి ఎవరు?
    1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
    3) ప్రభాకర వర్ధనుడు
    4) భాస్కర వర్మ
57. కింది వాటిలో సరైన జత ఏది?
    1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
    2) కామరూప – అసోం
    3) సోమోద్భవ – నర్మదా నది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్,
కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు.

ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు – 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు–10 మార్కులు
3) ప్రయోగశాల పనులు – 10 మార్కులు
4) లఘు పరీక్ష–20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందు కోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ – పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions


1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI
   b) Ministry of MSME
   c) SIDBI d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4 b) 3 c) 2
   d) 5 e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1 b) 2 c) 3
   d) 5 e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3 b) 4 c) 6 d) 7 e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company b) Firm
   c) Person d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai b) Kolkatta
    c) Mumbai d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh b) 150 Lakh
    c) 200 Lakh d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential b) Recoverable
    c) Resident d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log




b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



ఔనా!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

బ్యాడ్మింటన్నుల కొద్దీ ఆసక్తి

- గుబాళిస్తున్న క్రీడాకారులు
- ఆదరిస్తున్న క్లబ్బులు, స్వచ్ఛంద సంస్థలు

భీమవరం : ప్రస్తుతం యువతకు క్రీడలపై అపరిమితమైన ఆసక్తి పెరుగుతోంది. పిల్లలు, యువకుల ఆసక్తిని గమనిస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు, క్లబ్బులు క్రీడా పోటీలను నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నాయి. వీరికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడవటంతో అనేక మంది క్రీడల్లో రాణిస్తున్నారు. చదువు సంధ్యలతో పాటు క్రీడలను కూడా సమన్వయ పరచుకుంటూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలను సాధిస్తున్నారు. ప్రధానంగా షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, చెస్ వంటి పోటీలను వివిధ యూత్ క్లబ్బులు, కాస్మోక్లబ్స్, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో నిర్వహించి పెద్ద మొత్తంలో నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందిస్తూ మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి. ఇతర ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీలకు కూడా క్రీడాకారులకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్నాయి. దీంతో క్రీడల్లో పాల్గొనే వారి సంఖ్య ఘణనీయంగా పెరుగుతోంది. భీమవరం పట్టణంలో కాస్మో క్లబ్ ఆవరణలో గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ పోటీలు నాలుగు రోజులుగా జరుగుతున్నాయి. ఈ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ, పాండిచ్చేరీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మంది క్రీడాకారులు తమ సత్తాను చాటుతున్నారు. రాకెట్‌ను లాఘవంగా ఝుళిపిస్తూ ప్రత్యర్థులను మట్టికరిపించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులతో సాక్షి ముచ్చటించగా వారు తమ మనోగతాన్ని వెల్లడించారు.

చదువుకు, క్రీడలకు సమాన ప్రాధాన్యం



గతంలో స్పెయిన్‌లో జరిగిన జూనియర్ వరల్డ్ బ్యాట్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్లగలిగాను. జూనియర్ మిక్స్‌డ్ డబుల్స్‌లో విజయం సాధించాను. బ్యాడ్మింటన్ క్రీడలో ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో రోజూ 7–8 గంటల పాటు ప్రాక్టీసు చేస్తున్నా. డిగ్రీ చదువుతున్నా చదువుకు, క్రీడలకు సమాన స్థాయిలో ప్రాధాన్యమిస్తున్నా.

సోనికా సాయి, ఆంధ్రప్రదేశ్

ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యం



2010లో జరిగే ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో పతకం సాధించాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నా. ఆస్ట్రేలియాతో జరిగిన సుధీర్‌మెన్ కప్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్‌లో ఆడాను. అలాగే వరల్డ్ చాంపియన్ షిప్ పోటీల్లో కూడా పాల్గొన్నాను. ప్రస్తుతం గోపీచంద్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నాను.

సాత్విక్, ఆంధ్రప్రదేశ్

కామన్‌వెల్త్‌లో పతకాలు సాధించా



బ్యాడ్మింటన్‌లో వరల్డ్ చాంపియన్‌గా నిలవాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్నాను. ఏ రాష్ట్రంలో బ్యాడ్మింటన్ పోటీలు జరిగినా వ్యయ, ప్రయాసలను లెక్క చేయకుండా అక్కడ వాలిపోతుంటాను. 2003 నుంచి తొమ్మిదేళ్ల పాటు డబుల్స్‌లో నేషనల్ చాంపియన్‌గా నిలిచాను. ఢిల్లీ, మెల్‌బోర్న్ కామన్‌వెల్త్ క్రీడల్లో రజతం, కాంస్య పతకాలు సాధించాను.

థామస్, కేరళ

తమిళనాడులో మొదటి ర్యాంకు నాదే!



తమిళనాడులో మెన్స్ సింగిల్స్‌లో స్టేట్ నంబర్ వన్ ర్యాంకు నాదే. ఈ ఏడాది జరిగిన పోటీల్లో చాంపియన్‌గా నిలిచాను. తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్లే బ్యాడ్మింటన్‌లో ఈ స్థాయికి చేరుకోగలిగాను. మరిన్ని ఫలితాలు సాధించి మంచి ఉద్యోగంలో స్థిరపడినా బ్యాడ్మింటన్‌ను మాత్రం మరిచిపోను.

మణికంఠన్, తమిళనాడు

నేషనల్ చాంపియన్‌గా నిలిచా



బ్యాడ్మింటన్‌లో రాణించేందుకు నాకు పీవీ సింధు, నైనా వంటి క్రీడాకారులే స్ఫూర్తి. 2014లో చండీఘర్‌లో జరిగిన నేషనల్ టోర్నమెంట్ జూనియర్స్ విభాగంలో విజేతగా నిలిచాను. అలాగే తెలంగాణాలో స్టేట్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానం సాధించా.

వైష్ణవి, తెలంగాణ

బ్యాడ్మింటన్‌పై తగ్గని ఆసక్తి



బ్యాడ్మింటన్‌లో రాణించడంతో స్పోర్ట్ కోటాలో పోస్టల్ శాఖలో ఉద్యోగం సాధించా. క్రీడల్లో విజేతగా నిలవాలంటే ప్రధానంగా క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరం. 20 ఏళ్లుగా బ్యాడ్మింటన్ ఆడుతున్నా. ఉద్యోగం చేస్తున్నా బ్యాడ్మింటన్‌ను మాత్రం వదలలేదు.

యువరాజ్, పాండిచ్చేరి

ముగిసిన సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్



సీనియర్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కప్పు అందిస్తున్న దృశ్యం

భీమవరం : భీమవరం కాస్మోస్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో కాస్మో క్లబ్‌లో నిర్వహిస్తున్న గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్‌జోన్ ఇంటర్‌స్టేట్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలు బుధవారం చివరి రోజు ఫైనల్ మ్యాచ్ నువ్వా నేనా అనే రీతిలో సాగాయి. ఈ పోటీల్లో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. మెన్స్ సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా డేనియల్ ఫరీద్ (కర్నాటక), రన్నర్‌గా కె.సతీష్‌కుమార్ (తమిళనాడు) విజయం సాధించారు. ఉమెన్స్ సింగిల్స్‌లో విజేతగా కె.వైష్ణవి (తెలంగాణ), రన్నర్‌గా ఎ.తనిష్క (ఆంధ్ర) నిలిచారు. మెన్స్ డబుల్స్‌లో విజేతగా ఎస్.ప్రకాష్‌రాజ్, వైభవ్ (కర్నాటక) జంట రన్నర్‌గా ఇ.మోహన్‌రాజు, జి.సెంతివేల్ (తమిళనాడు) జంట నిలిచింది. ఉమెన్స్ డబుల్స్‌లో విజేతగా వి.నీల, వి.వర్షిణి, (తమిళనాడు) జంట, రన్నర్‌గా ఎం.తనిష్క, పి.సోనిక సోయి (ఆంధ్ర) జంట నిలిచాయి. మిక్స్‌డ్ డబుల్స్‌లో విజేతగా ఎస్‌కే గౌస్, పి.సోనిక సాయి (ఆంధ్రప్రదేశ్) జంట, రన్నర్‌గా జి.కిరణ్‌కుమార్, జీఎం నిశ్చిత (కర్నాటక) జంట నిలిచారు. బాయ్స్ సింగిల్స్ అండర్ 19 విభాగంలో విజేతగా అజయ్ సతీష్‌కుమార్ నాయర్ (కేరళ), రన్నర్‌గా శ్రీరామ్ నిఖిల్ శ్యామ్ (కర్నాటక) నిలిచారు. గరల్స్ సింగిల్స్ అండర్ 19 విభాగంలో విన్నర్‌గా కె.ప్రీతి (ఆంధ్ర), రన్నర్‌గా ఎస్‌ఏ స్వప్న (పాండిచ్చేరి) నిలిచారు. బాయ్స్ డబుల్స్ అండర్ 19 విభాగంలో విన్నర్‌గా బి.అమ్రిత్, బి.జాన్ (కేరళ) జంట, రన్నర్‌గా బి.సాయి రోహిత్, ఆకాష్ చంద్రన్ (తెలంగాణ) జంట నిలిచారు. గరల్స్ డబుల్స్ అండర్ 19 విభాగంలో విన్నర్‌గా వి.నీల, వి.వర్షిణి, (తమిళనాడు) జంట, రన్నర్‌గా అనురాగా, రిజా ఫరహత్ (కేరళ) జంట నిలవగా, మిక్స్‌డ్ డబుల్స్ అండర్ 19 విభాగంలో విన్నర్‌గా బి.అమ్రిత్, రిజా ఫరహత్ (కేరళ) జంట, రన్నర్‌గా ఎస్‌ఏ.అభి, రజిని హెగ్డే (కర్నాటక) జంట నిలిచారు.

బంగారు పతకాలు సాధించాలి


ఒలింపిక్స్ క్రీడల్లో భారతదేశం బ్యాడ్మింటన్‌లో రెండు బంగారు పతకాలు సాధించాలని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ కేసీహెచ్ పున్నయ్య చౌదరి అన్నారు. ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న గోకరాజు రంగరాజు కుటుంబ సభ్యులు అభినందనీయులన్నారు. విజేతలకు బహుమతులు అందించారు. పున్నయ్యచౌదరిని, కోచ్‌లను ఘనంగా సత్కరించారు. కాస్మో పాలిటన్ క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు, ఉండి ఎమ్మెల్యే వేటుకూరి శివ, గౌరవాధ్యక్షుడు యు.కృష్ణ ప్రసాద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అంకయ్య చౌదరి, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిత్తూరి సుబ్బారావు, వీవీ సోమరాజు, క్లబ్ కార్యదర్శి టి.కృష్ణబాబు పాల్గొన్నారు.

కాళ్లకూరి వెంకన్న హుండీ కానుకలు రూ.12.97లక్షలు

కాళ్ల: కాళ్లకూరులో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీని బుధవారం అధికారులు, సిబ్బంది లెక్కించారు. ఆచంట రామేశ్వరస్వామి ఆలయం ఈఓ డీవీ కృష్ణంరాజు సమక్షంలో హుండీ తెరిచి కానుకల రూపంలో వచ్చిన నగదును లెక్కించారు. 94 రోజులకు రూ.12,97,414 భక్తులు కానుకల రూపంలో సమర్పించారని ఆలయ ఈఓ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. నగదుతో పాటు 6.5 గ్రాముల బంగారం, 146 గ్రాముల వెండి హుండీలో భక్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడ్డాల శివరామరాజు, ఆలయ చైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు, ధర్మకర్తలు గాదిరాజు వెంకట సుబ్బరాజు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.


'హంస'తూలికా తల్పమా..


ఆహా.. ఏమి సౌధర్యం


ఆకాశమార్గాన లాహిరి..లాహిరి..

నలుగురితో నడిస్తే ఏముంటుంది.. కాస్త భిన్నంగా ఆలోచిద్దాం అనుకున్నారో ఏమో.. ఆ భవన యజమానులు తమలో ఉన్న అభి'నివేశాని'కి పదును పెట్టారు. అందమైన భవంతి నిర్మించి నీళ్ల ట్యాంకులను వినూత్న ఆకృతుల్లో కట్టారు. దీనికి ఏలూరు, తాడేపల్లిగూడెంలో ఉన్న 'సౌధ'ర్య దృశ్యాలే సాక్ష్యాలు..

– ఫొటోగ్రాఫర్/ సాక్షి ఏలూరు


తెల్లారింది లేవండోయ్..!


పూర్ణకుంభం.. నమోనమః


మేడపై ల్యాండింగ్

భళా ఉద్యాన ఉత్పత్తులు

- మగ్గిన మామిడి పండ్లు
- నోరూరించే జామ్‌లు
- చవులూరించే టమాటా సాస్
- తిన్నవారికి ఆరోగ్యమే
- ఉద్యాన వర్సిటీ వినూత్న ప్రయోగం


పచ్చి మామిడి కాయలు



మామిడి పండ్లు

తాడేపల్లిగూడెం :

హానికరం కాని పద్ధతుల్లో మగ్గించిన మామిడి పండ్లు బేషుగ్గా ఆరగించొచ్చు. నోరూరించే జామ్‌లను బ్రెడ్‌పై వేసుకుని తినొచ్చు. వేడివేడి సమోసాలపై టమాటాసాస్ చిక్కగా వేసుకుని జుర్రుకోవచ్చు. ఈ పదార్థాలన్నీ వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీలో తయారుచేస్తున్నారు. రకరకాల పచ్చళ్లను వినియోగదారులకు వర్సిటీ ద్వారా అందజేస్తున్నారు. పండ్లను, తాజా కూరగాయలను వినియోగించి ఎలాంటి రసాయనాలూ లేకుండా వీటిని తయారు చేసి విక్రయిస్తున్నారు. కార్బైడ్ గ్యాస్ దుష్ప్రభావాలు లేని ఇథలిన్ గ్యాస్‌తో కమలా, మామిడి పండ్లను మగ్గిస్తున్నారు. కార్బైడ్‌తో మగ్గించిన ఫలాలు భుజిస్తే భయంకర వ్యాధుల బారిన పడతారని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో హానికరం కాని ఇథలిన్ గ్యాస్‌తో మగ్గిస్తున్నారు.

కార్బైడ్ హానికరం

కార్బైడ్‌తో పండ్లను మగ్గిస్తే హానికరమని, వాటిని ఎట్టిపరిస్థితుల్లో తినొద్దని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కార్బైడ్ గాలిలోని తేమలో కలిసినప్పుడు వెలువడిన ఎసిటలిన్‌వాయువు పాస్ఫిన్, ఆర్సిన్ కలిగి ఉండటం వల్ల ఈ ప్రక్రియలో మగ్గించిన పండ్లను తిన్నవారికి అల్సర్, క్యాన్సర్, కాలేయ, మూత్రపిండ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేంద్రనాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనివల్ల తలభారంగా ఉండటం, దీర్ఘకాలిక మత్తు (కోమా)లోకి వెళ్లడం జరిగే ఆస్కారం ఉంది. దీంతో సుప్రీంకోర్టు స్పదించింది. ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషన్ (పీఎఫ్ఏ) 1954 చట్టం, ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషన్ రూల్స్–1955 రూల్ నంబరు 44 (ఏఏ) ప్రకారం కార్బైడ్‌తో పండ్లను మగ్గిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ప్రత్యామ్నాయంగా ఇథలిన్ గ్యాస్‌తో పండ్లను మగ్గించే విధానం అందుబాటులోకి వచ్చింది. ఉద్యాన వర్సిటీలోని పోస్టు హార్వెస్టు టెక్నాలజీ విభాగంలో రైపెనింగ్ చాంబర్‌లు ఏర్పాటుచేసి ఈ విధానాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చారు. కమలాలు, మామిడి పండ్లను మగ్గిస్తున్నారు.

ప్రక్రియ ఇలా..

ఇక్కడకు తీసుకొచ్చిన పండ్లను నీళ్లు, వేడినీళ్లతో శుభ్రం చేస్తారు. బ్రషింగ్, డ్రయింగ్ ద్వారా ప్రాసెస్ చేస్తారు. తర్వాత గిడ్డంగులలో 52 గంటలపాటు ఉంచుతారు. అనంతరం ఇథలిన్ గ్యాస్ ద్వారా మగ్గిస్తారు.

కొత్త ఉత్పత్తులు

పండ్లను ముగ్గపెట్టడమే కాకుండా కొత్తరకం ఉత్పత్తులనూ యూనివర్సిటీ వినూత్నంగా అందిస్తోంది. జామ్, కెచప్, జామ జ్యూస్, పచ్చళ్లను ప్యాకెట్లు, సీసాలలో వినియోగదారులకు విక్రయిస్తోంది. రాష్ట్రీయ కృషి విజ్ఞాన్ యోజన కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతంగా ఉత్పత్తులను తయారుచేసి, వర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా అమ్ముతోంది.


సాస్, జామ్ తయారు చేసే యంత్రాలు


ఇథలిన్ గ్యాస్‌తో మగ్గించిన కమలాలు


పండ్లను గ్రేడింగ్ చేసే యంత్రం



టమాటా సాస్, జామ్ బాటిళ్లు

అవగాహన కల్పిస్తున్నాం



ఇథలిన్ గ్యాస్ ద్వారా పండ్లను మగ్గించే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఒక టన్ను పండ్లను మగ్గించడానికి, 52 గంటలపాటు శీతల గిడ్డంగిలో నిల్వ ఉంచడానికి మొత్తం మూడు ప్రక్రియల నిమిత్తం రూ.3,750 వసూలు చేస్తున్నాం. కేవలం రెండు ప్రక్రియలు 52 గంటలపాటు చేస్తే రూ.2,500 వసూలు చేస్తాం. ఇక్కడ తయారు చేసిన ఉత్పత్తులకు డిమాండ్ ఉంది. ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, ప్రీ కూలింగ్ చాంబర్ కోల్డ్‌స్టోరేజ్, రైపెనింగ్ రూమ్, ప్రాసెసింగ్ హాల్, గ్రేడింగ్ వంటి ఉత్తమ పద్ధతుల ద్వారా పండ్లను మగ్గిస్తున్నాం. ప్రత్యేక యంత్రాల ద్వారా సురక్షిత మార్గాల ద్వారా ఉత్పత్తులను తయారుచేసి వినియోగదారులకు ఇస్తున్నాం. ఇథలిన్ గ్యాస్ చాంబర్ల సేవలను వినియోగించుకోవాలని రైతులను కోరుతున్నాం.

– డాక్టర్ బీవీ స్వామి, కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, పోస్టు హార్వెస్ట్ విభాగాధిపతి

సంచార సమిధలు

ఆధునిక సమాజానికి దూరంగా అంధకారంలో జీవనం.. స్వతంత్ర భారతావని ఆవిర్భవించి 71ఏళ్లయినా అక్షర కిరణాలకు నోచని దైన్యం.. నాగరిక సమాజపు ఆటవిక పాలనకు సజీవ రూపం. హైటెక్కు తళుకుల మధ్య చిరునామా లేని బతుకు చిత్రం.. ఇదీ.. సంచార జీవితాల కథనం..

- నిమ్న కులాల దీనగాథ
- అస్థిరత్వం వెనుక చారిత్రక సత్యం
- నేటికీ సిద్ధించని స్థిర జీవనం
- బతుకు నిత్య దైన్యం
- పట్టించుకోని పాలకులు
- నేడు పాలకొల్లులో రాష్ట్రస్థాయి సంచార జాతుల సదస్సు

పాలకోడేరు:

చెట్టంటా.. పుట్టంటా.. రాళ్లంటా.. బతుకుతెరువు వెతుక్కుంటూ.. జీవచ్ఛవాల్లా జీవనం గడుపుతున్న సంచార జాతులు జిల్లాలో ప్రతి గ్రామంలోనూ తారసపడతారు. దినదిన గండంగా బతుకులీడుస్తున్న వీరు సంక్షేమానికి దూరంగా ఉన్నారు. దయనీయ జీవనం గడుపుతున్నారు.

గతమంతా ఘన చరిత్ర

సంచార జాతుల వెనుక ఘన చరిత్ర ఉంది. విముక్తి సంచార జాతులుగా పిలవబడే వీరు బ్రిటిష్ పాలకులు రాకముందు ఉన్న చిన్నచిన్న రాజ్యాలకు రక్షణగా ఉండేవారు. రాజులకు ప్రైవేటు సైన్యాలుగా పనిచేసేవారు. రహస్య జీవనం గడిపేవారు. సైన్యాలకు శిక్షణ, ఆయుధాల తయారీలో మెలకువలు నేర్పుతూ.. గూఢచారులుగా ఊరూరూ తిరిగేవారు. రాజ్యాలను శత్రువుల బారి నుంచి కాపాడేవారు. బ్రిటిష్‌వారు వచ్చిన తర్వాత తమ ఆక్రమిత రాజ్యాల్లో జనాభా లెక్కల సేకరణ చేపట్టగా.. అప్పట్లో ఈ సైనిక శిక్షణ పొందిన కులాలు దాదాపు 500 ఉన్నట్టుగా గుర్తించారు. వీరిని నాశనం చేయకుండా భారత దేశం మొత్తం ఆక్రమించలేమని సుదీర్ఘ కాలం పాలించలేమని గమనించారు.

1857 నుంచి పతనం

1857లో సిపాయిల తిరుగుబాటు జరిగింది. 1858లో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన రద్దయి భారత దేశపు పాలన బ్రిటిష్ రాణి చేతుల్లోకి వెళ్లింది. భారతదేశ రాజులకు సహకరించే కులాలను, గ్రూపులను అణిచి వేయాలని క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ –1871 అమల్లోకి వచ్చింది. ఈ 500 కులాల్లో పుట్టిన వారందరినీ బోర్న్ క్రిమినల్స్‌గా ముద్రవేసి వీరిని ఎక్కడ కనపడితే అక్కడ అరెస్ట్ చేయడం, జైల్లో పెట్టడం వంటి ఘాతుకాలకు బ్రిటిష్ సర్కారు దిగింది. దీంతో అప్పటివరకూ గౌరవంగా, హుందాగా బతికిన ఈ కులాల వారంతా చెల్లాచెదురై చెట్టుకొకరు, పుట్టకొకరుగా సంచార జీవనం చేయాల్సిన దుస్థితి తలెత్తింది.

ఉమ్మడి ఆంధ్రలో సంచార కులాలివీ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచార కులాలు 56 ఉన్నాయి. తెలగపాముల, పెద్దింటి గొల్ల, కింతని, కళింగ, నక్కల, పరిగిముగ్గుల, నెట్టికోతల, రెడ్డిక, దొమ్మర, వడ్డి, ఉప్పర, బుడబుక్కల, వడ్డెర, కంపుమారె, పాముల, దాసరి, జోగుల, కోయలపాడు, పిచ్చుకుంట్ల, కీర్చ, పెద్దబోయ, సకల, నెర్సిగారి, మొండి బండ, కంజరబట్ట, దండాసి, రెల్లి, పైడి, కొండదొర, యానాది, ఎరుకల, లంబాడి, సంఘాని, ఎదురుపాకల, బోయ, అనిపి మాల, అమరగుంట పాలెగారు, పర్యాస్, తోట నాయక్, బట్టు, మహారాష్ట్ర, జోసి నందివాలా, కాశి కావిడి, కైకాడి, ధర్వేశి, బాల సంతు, సిక్లిగర్, ఆరెమరాఠి, గౌవుని, ఒడ్, వాల్మికి పకీర్, బంజారా, పార్ధి తదితర కులాలను క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ పరిధిలోకి తీసుకొచ్చిన బ్రిటిష్ ప్రభుత్వం ఈ చట్టానికి మరింత పదును పెట్టింది. 1897, 1908, 1911, 1924ల్లో మార్పులు, చేర్పులూ చేస్తూ.. ఆ కులాల కదలికలపై నిఘా ఉంచింది. నేరస్తులుగా ముద్రవేసింది. ఇలాంటి పరిస్థితుల్లో రహస్య జీవితం గడుపుతూ తమ కులాల పేర్లు చెప్పుకోలేక ఊరి బయట గుడిసెలు వేసుకుని పరదేశీయులుగా పరిచయం చేసుకుని సంచార జీవనం గడపడం వారు అలవాటు చేసుకున్నారు.

మహామహుల పోరాటం

ఈ చట్టాల రద్దు కోసం స్వాతంత్ర్య సమరయోధులు పట్టాభి సీతారామయ్య, వెన్నలకంటి రాఘవయ్య, ఎంవీ సుబ్బారావు, టక్కర్ బాపా, పండా వెంకటప్పయ్య దంపతులు, ఎన్‌జీ రంగా, వెంకట సుబ్బారెడ్డి, పి.ముత్తు రామలింగ దేవర అవిశ్రాంతంగా పోరాడారు. కానీ ఫలితం శూన్యం. చివరకు 1952 ఆగస్టు 31న వీరిని విముక్త జాతులుగా కేంద్రం ప్రకటించింది.

సంక్షేమానికి రూ.60కోట్లు

ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంచార జీవుల సంక్షేమం గురించి పట్టించుకోలేదు. దశాబ్దాల పోరాటం ఫలితంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంచార జాతుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీఓ 15ను విడుదల చేసింది. బడ్జెట్‌లో దీనికి రూ.60 కోట్లు కేటాయించింది. అయితే ఈ నిధులు విడుదలయ్యాయన్న విషయం కూడా సంచార జాతులకు తెలీదు. వాటి అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటివరకూ తీసుకున్న చర్యలూ శూన్యం.

పోరుబాట దిశగా..

ఎన్నో ఏళ్లుగా చీకట్లో మగ్గిన జాతుల సంక్షేమం కోసం విముక్తి సంచార జాతుల సంఘం నడుం కట్టింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెండ్ర వీరన్న ఆధ్వర్యంలో గురువారం పాలకొల్లు మార్కెట్‌యార్డులో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నారు. సంఘీయులంతా ఏకతాటిపై నిలిచి సమస్యలపై గళమెత్తనున్నారు.

ఉమ్మడి ఆంధ్రాలో సంచార కులాలు	జిల్లాలో సంచార జీవులు	రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమానికి
500	50,000	రూ. 60,00,00,000

ప్రధాన డిమాండ్లు ఇవీ..

- విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పదిశాతం ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలి
- జనాభాను సర్వే చేసి ప్రత్యేక కాలనీలు నిర్మించాలి
- రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వాలి
- ఉపాధి కల్పించాలి
- స్థిరమైన గుర్తింపు ఇవ్వాలి


ఈ'దేర'ని బతుకులు : ఉండి రోడ్డులో సంచార జీవుల డేరాలు


చెట్టు కిందే కాపురం : భీమవరం బైపాస్ రోడ్డులో ఇలా..

మెరుగైన జీవనం కావాలి



మాకు ఇప్పటికీ స్థిర నివాసం లేదు. ఇల్లు లేదు. రేషన్‌కార్డు లేదు. ఆరోగ్య భద్రత లేదు. మెరుగైన జీవితం కావాలి.

– జి.కోటేశ్వరమ్మ, సంచార జీవి

పట్టించుకునేవారేరీ?



పగటి వేషాలు వేసుకుంటూ రోజుకో ఊరు తిరుగుతుంటాం. ఎక్కడ జాగా దొరికితే అదే మా ఆవాసం. మమ్మల్ని పట్టించుకునే వారు లేరు.

– వై.దుర్గారావు, సంచారజీవి

నిరీక్షిస్తున్నాం



ఒక లక్ష్యం లేని జీవితం, ఒక గమ్యం లేని ప్రయాణం మాది. చెట్ల కిందే బతుకులు ఎప్పటికైనా మా బతుకులు మారతాయని ఎదురు చూస్తున్నాం.

– శ్రీను, శ్రీదేవి దంపతులు